నేటి దినపత్రిక
# సూర్య
గురువారం
12 అక్టోబర్
2023
పేజీలు 8
శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు

## నియోజకవర్గంలో టిక్కెట్ కోసం

# ఎవరి "ఆట" వారిదే!

- ప్రజా ప్రతినిధులను...నాయకులు
- అంతకు మించి..అధికారులు!
- అధిష్టానం నిర్లక్ష్యం
- సమిధలు జనాలే?



**గూడూరు, మేజర్‌న్యూస్** నియోజకవర్గంలో ప్రజా ప్రతినిధులు... నాయకులు... అధికారులు ఆడుతున్న ఆటలో ప్రజలు సమిధలుగా మిగులుతున్నారు. నాలుగన్నరేళ్ల పాలనలో నాయకులు ఎంఎల్‌ఏపై ముఖ్యమంత్రికి ఫిర్యాదులు చేస్తే...చివరకు ఎంఎల్‌ఏ అధికారులపై పితూరీలతో ముఖ్యమంత్రి వద్దకే ...చేరడంతో పరిస్థితులు తారుమారై ఎవరి స్వార్ధం(ఆట) వారిదే అన్నట్లుగా మారిందని నియోజకవర్గంలో గుసగుసలు వినిపిస్తున్నాయి. నియోజకవర్గంలో ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల కన్నా ప్రజా ప్రతినిధులు...అధికారులు తమ స్వార్ధ ప్రయోజనాల కోసం పణంగా పెట్టారన్న ఆరోపణలు సర్వత్రా ఉన్నాయి. ఎంఎల్‌ఏ నియోజకవర్గంలో పార్టీ కన్నా స్వప్రయోజనాలే మిన్న అన్నట్లు నాయకులను చీల్చి చెండారన్న అపవాదు ఉంది. నాయకులు ఎంఎల్‌ఏ తమ వాడే అన్న విధంగా ఉండాలని ఆశించి భంగపడి దూరం కాగా... అనుకున్నది అనుకున్నట్లు జరగాలంటే అధికారులు తనవారే ఉండాలనే ఎంఎల్‌ఏ...దీంతో నియోజకవర్గం అభివృద్ధికి దూరం అయిందన్న అపవాదు ఉంది. దీంతో పార్టీకి వెన్నంటి ఉండి కష్ట నష్టాలను ఓర్చిన నాయకులు దాదాపు దూరం కాగ పార్టీ కష్ట కాలంలో ఎక్కడున్నారో తెలియని నాయకులంతా చెంత చేరి భారీ అవకతవకలకు పాల్పడ్డారన్న విమర్శలు ఉన్నాయి. పురపాలక సంఘంలో మొదలైన దోపిడి తీర ప్రాంతాల వరకు సాగిందన్న ఆరోపణలు ఉన్నాయి. కోర్టు వాజ్యాల కారణంగా ఎన్నికైన ప్రజా ప్రతినిధులు లేక పోవడంతో పురపాలక సంఘంలో అనుకూలురైన అధికారులతో ఎంఎల్‌ఏ ఆడింది "ఆట" పాడింది పాట అన్నట్లు సాగిందన్న ఆరోపణలు ఉన్నాయి. పురపాలక సంఘం నిధుల వినియోగంలోనూ ఇష్టారీతిన దోచుకున్నట్లు విమర్శలు ఉన్నాయి. ప్రభుత్వం నుంచి ఎటువంటి అనుమతులు లేకున్నా ప్రభుత్వ భూమిని కొందరు ఆక్రమించుకునేందుకు ప్రోత్సహించారన్న ఆరోపణలు ఉన్నాయి. ఆక్రమణలతో సరిపెట్టకుండా ఆ ప్రాంతంలో అభివృద్ధి పనులకు లక్షలాది రూపాయల పురపాలక సంఘం నిధులు అడ్డదారుల్లో వినియోగించి అక్రమాలకు పాల్పడడం విశేషం. ఈ ఆక్రమణదారులను అడ్డుపెట్టుకుని పట్టణ పరిధిలోనే అక్రమ గ్రావెల్ తవ్వకాలకు తెరతీసి పెద్ద ఎత్తున కోట్లాది రూపాయల అక్రమాలకు పాల్పడ్డారని ఆ పార్టీ నాయకులే ఆందోళన చేయడం విశేషం. మరోపక్క ప్రభుత్వ నియామకాల్లో జోక్యం చేసుకుని అక్రమాలకు పాల్పడినట్లు కూడా ఆరోపించారు. అంగన్‌వాడి నియామకాలు, షిఫ్ట్ ఆపరేటర్ నియాకాల్లోనూ అవకతవకలకు పాల్పడడం అప్పట్లో అధికారిపై చర్యలు తీసుకోవడం సంచలనం సృష్టించింది. ఇదే సమయంలో ప్రజలకు ఇబ్బంది అంటూ నిరుపయోగంగా ఉందిని పుల్లమ్మ సత్రం, పడి పోతుందని గూడూరు "ఐకానిక్" కట్టడం గడియార స్థంబం, 16వ నంబరు జాతీయ రహదారిపై పోటుపాళెం కూడలి వద్ద సంబంధం లేకున్నా మరమ్మతులు..ప్రయాణికుల వసతి అంటూ పెద్ద ఎత్తున అవకతవకలకు పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నాయి. నిర్మాణాల పేరుతో దాతలను ప్రోత్సహం ఆ ముసుగులో వాళ్లు పెద్ద మొత్తంలో వసూళ్లకు పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నాయి. చిల్లకూరు మండలంలో సైతం భూముల మ్యుటేషన్ల ముసుగులో ప్రజా ప్రతనిధి అధికారులపై ఒత్తిడి చేసి పెద్ద ఎత్తున అవకతవకలకు పాల్పడినట్లు తెల్సింది. ప్రజామోదం లేని పరిశ్రమను తీర ప్రాంతంలో ఏర్పాటు చేసేందుకు పైస్థాయిలో కుమ్మక్కై ఇక్కడ భంగపాటుకు గురి కావడం తెల్సింది. ఇదే సమయంలో పలువురు ప్రజా ప్రతినిధులు...నాయకులు ఎంఎల్‌ఏపై భారీ అనుచర గణంతో తాడేపల్లికి వెళ్లి

## తాళ్లపూడిని ఆదర్శంగా

# తీర్చిదిద్దుతాం



**- రూ. 15 కోట్లతో అభివృద్ధి పనులు**

**- రాజ్యసభ సభ్యులు**

**శ్రీ విజయసాయి రెడ్డి**

**ముత్తుకూరు, మేజర్ న్యూస్:** తాళ్లపూడి గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతున్నట్లు రాజ్యసభ సభ్యులు శ్రీ వేణుంబాక విజయ సాయి రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఉదయం ముత్తుకూరు మండలం

మిగతా 2లో

## 15 నుంచి దేవి శరన్నవరాత్రి

# మహోత్సవాలు.



**24 న అమ్మవారి నగరోత్సవం.**

**-ఆలయ అధ్యక్షులు**

**ముక్కాల ద్వారకనాథ్.**

**నెల్లూరు కల్చరల్ మేజర్ న్యూస్:**నెల్లూరు నగరంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో దేవీ శరన్నవ రాత్రి మహోత్సవాలు ఈనెల 15వ తేదీ నుంచి 25వ తేదీ వరకు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు దేవస్థాన గౌరవాధ్యక్షులు, నుడా చైర్మన్ ముక్కాల ద్వారకనాథ్ తెలిపారు. నెల్లూరు నగరంలోని కన్యకా పరమేశ్వరి అమ్మవారి

మిగతా 2లో

# నియోజకవర్గంలో టిక్కెట్ కోసం ఎవరి "ఆట" వారిదే!

ఎంఎల్ఏపై ఫిర్యాదు చేయడం విశేషం. ఎంఎల్ఏ వ్యవహార శైలిని తమకు అనుకూలంగా మలుచుకున్న అధికారులు ఇష్టారీతిన ప్రజలను దోచు కోవడం ఇక్కడ పరిపాటిగా మారిపోయిందంటే అతిశయోక్తి కాదు. ప్రజలకు ముఖ్యమైన రెవెన్యూ, పోలీసు విభాగాల్లో అడ్డగోలు వ్యవహారాలు చోటు చేసుకున్నాయి. ప్రజా ప్రతినిధుల ప్రాపకం, ముడుపుల కోసం కోట్లాది రూపాయల పోర్టు భూములను ఒక తహసిల్దార్ రికార్డులు తారు మారుచేసి జైలు పాలైతే ప్రభూత్వానికి దఖలు పడిన సీలింగ్ భూములను మరొక తహసిల్దార్ భూస్వాములకు కట్టబెట్టి బదిలీ వేటు పడింది. గూడూరు మండలంలో గ్రావెల్, పల్స్‌పార్ మైనింగ్‌లో విపరీతమైన అవినీతి అధికారుల కళ్లకు గంతలు కట్టింది. ప్రజా ప్రతిధి అండతతో సాగిన అక్రమ మైనింగ్ కార్యకలాపాలు అధికారుల జేబులు నింపుకునేందుకు దోహదం చేశాయన్న విమర్శలు ఉన్నాయి. అక్రమార్కులైన అధికారులపై ప్రజా ప్రతినిధుల ఆందోళనతో కొందరపై బదిలీ వేటు పడగా కొత్తగా వచ్చిన అధికారి మింగుడు పడక పోవడం తనకే పోటీ అన్న విధంగా మారడంతో ఎత్తుకు పైఎత్తులు వేస్తున్నట్లు తెల్సింది. దీనికితోడు ఆ "అధికారి" కూడ ఏదో ఊహించుకుని నియోజకవర్గ పరిధిలో అత్యుత్సాహం ప్రదర్శించి దూసుకు పోయే ప్రయత్నాలు చేయడం విమర్శలకు తావిచ్చింది. అబివృద్ధికి దాతల సహకారం పేరుతో చూసీ చూడనట్లు వ్యవహరించడం వాళ్లు "దాతలు" మాఫియా సామ్రాజ్యం సాగించడం అధికారికి చెడ్డపేరు వచ్చిందన్న ఆరోపణలు ఉన్నాయి. అధికారి చెప్పారని కోట, చిల్లకూరు మండలాల్లో గ్రావెల్ అక్రమ మైనింగ్ కొత్త పుంతలు తొక్కించారు. దీనికతోడు గూడూరు పట్టణంలో అవినీతి రాజ్యమేలుతున్నా పట్టీ పట్టనట్లు వ్యవహరించారని...ఇక్కడా అక్రమాలకు తోడ్పాటు అందించారని విమర్శలు ఉన్నాయి. పురపాలక సంఘం పరిధిలో ప్రజలు అవస్థలు పట్టించు కోకుండా నిత్యం ఎంపిక చేసుకున్న ప్రాంతాల్లో తనని తాను "అతి" గా ఊహించుకునే ప్రయత్నాలు చేయడం అసలుకే మోసం చేస్తోందన్న విమర్శలు ఉన్నాయి. ఏదైనా ఆశించి చేసే సమయంలో తనతోపాటు తన చుట్టూ ఉన్న వాళ్లు అక్రమాలకు పాల్పడకుండా చూసుకోవాల్సి ఉండగా వాళ్లను అదుపు చేయడంలో విఫలం కావడం విశేషం. ఇంతకూ వీరి "ఆట" గూడూరు నియోజకవర్గ టిక్కెట్ దక్కించు కోవడమే పరమావదిగా సాగుతున్నట్లు తెలుస్తోంది. నియోజకవర్గ ప్రజలను సమిథలు చేస్తూ సాగిస్తున్న వీరి ఆటపై అధిష్టానం నిర్లక్ష్యంగా వ్యవహరించడం శాపంగా మారుతోంది. ఇన్ని రోజులుగా గుర్తురాని అవినీతి సూత్రాలు ఈరోజు గుర్తుకు రావడం "గురువింద గింజ"కు తనకు కింద వున్న నలుపు తెలియదన్న సామెత లాగా వుందని ప్రజలు వాపోతున్నారు. ఏదిఏమైనా అక్రమాలు ప్రోత్సహించారని ఎంఎల్ఏపై నాయకుల ఆరోపణలైనా ...ఎంఎల్ఏ అధికారిపై చేసిన ఆరోపణలపైనైనా అధిష్టానం విచారణతోపాటు కఠిన చర్యలు తీసుకుంటే ప్రజల్లో పార్టీపై కోల్పోతున్న నమ్మకాన్నినిలబెట్టుకునే అవకాశం ఉందని పార్టీ అభిమానులు అభిప్రాయ పడుతున్నారు.

# తాళ్లపూడిని ఆదర్శంగా తీర్చిదిద్దుతాం

తాళ్లపూడి గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతున్నట్లు రాజ్యసభ సభ్యులు శ్రీ వేణుంబాక విజయ సాయి రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఉదయం ముత్తుకూరు మండలం తాళ్లపూడిలో రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, తిరుపతి పార్లమెంటు సభ్యులు గురుమూర్తితో కలిసి ఎంపీ విజయసాయి రెడ్డి పర్యటించారు.

తొలుత గ్రామానికి విచ్చేసిన విజయసాయి రెడ్డికి స్థానిక ప్రజాప్రతినిధులు ఘన స్వాగతం పలకగా, స్థానిక సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. తదుపరి గ్రామంలోని చెరువును పరిశీలించి మరింత సుందరంగా తీర్చిదిద్దాలని సూచించారు. గ్రామ సమీపంలోని స్మశానవాటికను పరిశీలించారు. అనంతరం తాళ్లపూడి గ్రామంలో చేపట్టిన, చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై వివిధ శాఖల అధికారులతో ఎంపీ విజయసాయి రెడ్డి చర్చించారు.

ఈ సందర్భంగా ఎంపీ విజయసాయిరెడ్డి మాట్లాడుతూ తన స్వగ్రామమైన తాళ్లపూడి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నట్లు చెప్పారు. ఇప్పటివరకు ఐదు కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామని, మరో 15 కోట్లతో అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించినట్లు ఆయన చెప్పారు. గ్రామంలో ఇరిగేషన్ కాలువల అభివృద్ధి పనులు, రోడ్లు, సైడ్ కాలవలు, గ్రామ కొలనుల వద్ద వాకింగ్ ట్రాక్, గ్రామంలో రోడ్డుకు ఇరువైపులా సోలార్ విద్యుత్తు లైట్లు, వివాహాది శుభకార్యములకు కన్వెన్షన్ సెంటర్, సాయిబాబా గుడిని అభివృద్ధి చేసి దేవాదాయ శాఖకు అప్పగించడం, మాతమ్మ గుడి వద్ద కమ్యూనిటీ హాలు నిర్మాణం, సున్నపుగుంట చెరువు అభివృద్ధి వంటి మొదలైన అభివృద్ధి పనులను మరో ఆరు నెలల్లో పూర్తిచేసేలా చర్యలు చేపట్టినట్లు చెప్పారు. గ్రామంలోని స్మశాన వాటికకు ప్రహరీ గోడ నిర్మించామని, అన్ని వసతులతో మహాప్రస్థానం లాగా అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపట్టామన్నారు. అలాగే గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటుకు ప్రభుత్వం అనుమతులు మంజూరు



చేసిందన్నారు. గ్రామంలో పర్యటించడం చాలా సంతోషంగా ఉందని, చిన్ననాటి జ్ఞాపకాలన్నీ గుర్తుకొచ్చాయని చెప్పారు. బడుగు బలహీన వర్గాల శ్రేయస్సే లక్ష్యంగా ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని, ఆయనకు ప్రజలంతా అండగా నిలవాలని పిలుపునిచ్చారు. తిరుపతి పార్లమెంటు సభ్యులు గురుమూర్తి, రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ తాళ్లపూడి గ్రామ అభివృద్ధికి అవసరమైన నిధులను ఎంపీ నిధుల ద్వారా మంజూరు చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. అనంతరం గ్రామంలో పలు ప్రాంతాలను సందర్శించారు. అనంతరం జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్ తో గ్రామంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులకు సంబంధించిన ప్రతిపాదనలపై త్వరగా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్, పంచాయతీరాజ్ ఆర్ డబ్ల్యూఎస్ ,ఎలక్ట్రికల్ ఎస్ఈలు కృష్ణమోహన్, అశోక్ కుమార్, విజయన్ , జడ్పీ సీఈవో చిరంజీవి, సిపిఓ రాజు, డిసిహెచ్ఎస్ రమేష్ నాథ్, మండల స్థాయి అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.


# తాళ్లపూడిని ఆదర్శంగా తీర్చిదిద్దుతాం

తాళ్లపూడిలో రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, తిరుపతి పార్లమెంటు సభ్యులు గురుమూర్తితో కలిసి ఎంపీ విజయసాయి రెడ్డి పర్యటించారు. తొలుత గ్రామానికి విచ్చేసిన విజయసాయి రెడ్డికి స్థానిక ప్రజాప్రతినిధులు ఘన స్వాగతం పలకగా, స్థానిక సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. తదుపరి గ్రామంలోని చెరువును పరిశీలించి మరింత సుందరంగా తీర్చిదిద్దాలని సూచించారు. గ్రామ సమీపంలోని స్మశానవాటికను పరిశీలించారు. అనంతరం తాళ్లపూడి గ్రామంలో చేపట్టిన, చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై వివిధ శాఖల అధికారులతో ఎంపీ విజయసాయి రెడ్డి చర్చించారు. ఈ సందర్భంగా ఎంపీ విజయసాయిరెడ్డి మాట్లాడుతూ తన స్వగ్రామమైన తాళ్లపూడి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నట్లు చెప్పారు. ఇప్పటివరకు ఐదు కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామని, మరో 15 కోట్లతో అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించినట్లు ఆయన చెప్పారు. గ్రామంలో ఇరిగేషన్ కాలువల అభివృద్ధి పనులు, రోడ్లు, సైడ్ కాలవలు, గ్రామ కొలనుల వద్ద వాకింగ్ ట్రాక్, గ్రామంలో రోడ్డుకు ఇరువైపులా సోలార్ విద్యుత్తు లైట్లు, వివాహాది శుభకార్యములకు కన్వెన్షన్ సెంటర్, సాయిబాబా గుడిని అభివృద్ధి చేసి దేవాదాయ శాఖకు అప్పగించడం, మాతమ్మ గుడి వద్ద కమ్యూనిటీ హాలు నిర్మాణం, సున్నపుగుంట చెరువు అభివృద్ధి వంటి మొదలైన అభివృద్ధి పనులను మరో ఆరు నెలల్లో పూర్తిచేసేలా చర్యలు చేపట్టినట్లు చెప్పారు. గ్రామంలోని స్మశాన వాటికకు ప్రహరీ గోడ నిర్మించామని, అన్ని వసతులతో మహాప్రస్థానం లాగా అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపట్టామన్నారు. అలాగే గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటుకు ప్రభుత్వం అనుమతులు మంజూరు చేసిందన్నారు. గ్రామంలో పర్యటించడం చాలా సంతోషంగా ఉందని, చిన్ననాటి జ్ఞాపకాలన్నీ గుర్తుకొచ్చాయని చెప్పారు. బడుగు బలహీన వర్గాల శ్రేయస్సే లక్ష్యంగా ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని, ఆయనకు ప్రజలంతా అండగా నిలవాలని పిలుపునిచ్చారు. తిరుపతి పార్లమెంటు సభ్యులు గురుమూర్తి, రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ తాళ్లపూడి గ్రామ అభివృద్ధికి అవసరమైన నిధులను ఎంపీ నిధుల ద్వారా మంజూరు చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. అనంతరం గ్రామంలో పలు ప్రాంతాలను సందర్శించారు. అనంతరం జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్ తో గ్రామంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులకు సంబంధించిన ప్రతిపాదనలపై త్వరగా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్, పంచాయతీరాజ్ ఆర్ డబ్ల్యూఎస్ ,ఎలక్ట్రికల్ ఎస్ఈలు కృష్ణమోహన్, అశోక్ కుమార్, విజయన్ , జడ్పీ సీఈవో చిరంజీవి, సిపిఓ రాజు, డిసిహెచ్ఎస్ రమేష్ నాథ్, మండల స్థాయి అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.


## 15 నుంచి దేవి శరన్నవరాత్రి మహోత్సవాలు.

దేవస్థానంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 15వ తేదీ ఉదయం కలశస్థాపన, సాయంత్రం భవాని అలంకారంతో ఉత్సవాలు ప్రారంభమవుతాయన్నారు. 16వ తేదీ బాలత్రిపుర సుందరి అలంకారం, 17న 600 కేజీల స్వీట్లతో అన్నపూర్ణ అలంకారం ఉంటుందన్నారు. 18వ తేదీ రాజరాజేశ్వరి అలంకారం సందర్భంగా లక్ష గాజులతో అలంకారం, 19న ముత్యాల చీరతో గాయత్రి అలంకారం, 20వ తేదీ పుస్తకాలు, పెన్నులతో సరస్వతి అలంకారం. అమ్మవారి అలంకారంలో పెట్టినటువంటి పుస్తకాలు, పెన్నులు విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేయబడును, 21న ధనలక్ష్మీ అలంకారం సందర్భంగా 500 కేజీల వెండి పట్టీలతో అలంకారం, 22న దుర్గాదేవి అలంకారం 40 వేల నిమ్మకాయతో ఉంటుందన్నారు, 23న గజలక్ష్మి అలంకారం, 24న విజయదశమి వేడుకలతో పాటు సాయంత్రం 6 గంటలకు నగర ఉత్సవ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నామన్నారు. 25వ తేదీ వసంతోత్సవం జరుగుతుందని ఆయన వివరించారు. వైశ్య కుల గురువు, వైశ్య గురు మఠం హోల్డిపూర్ శ్రీ వామనాశ్రమ మహా స్వామీజీ ఆధ్వర్యంలో ఈ యొక్క దేవి శరన్నవరాత్రి పూజా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలియజేశారు. ఈనెల 24, 25వ తేదీలలో అన్న దాన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆయన ప్రకటించారు. ఈ కార్యక్రమంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం అధ్యక్షులు శ్రీరామ్ వెంకట సురేష్ మాట్లాడుతూ ఈ ఉత్సవాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి సోమిశెట్టి రమేష్ బాబు, కోశాధికారి వొమ్మిన ఈశ్వర మురళీకృష్ణ, ఉపాధ్యక్షులు పేర్ల జనార్దన్ రావు, కమిటీ సభ్యులు కనుమర్లపూడి కళ్యాణి, మేడా కామేశ్వరరావు, బోండా వెంకట రాజగోపాల్, ఆరవేటి ఫణీంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పోలి నాయుడు పల్లెలో

## పశు విజ్ఞాన బడి కార్యక్రమం



**వింజమూరు మేజర్ న్యూస్** వింజమూరు మండలం చాకలకొండ పశు వైద్య కేంద్రం పరిధిలోని చాకలకొండ పంచాయతీ పోలినాయుడుపల్లి గ్రామంలో డా. కొమ్మి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో పశు పోషకులకు పశు విజ్ఞానబడి కార్యక్రమంనిర్వహించటమైనది. పశు వైద్య శిబిరం నిర్వహించి నట్టల నివారణ మందులుత్రాపించటం, గొంతు వాపు టీకాలు వేపించటం, పశువుల హెల్త్ కార్డ్స్ ను పంపిణి చేశారుఈ కార్యక్రమంలో చాకల కొండ రైతు బరోసా కేంద్ర పశు వైద్య సహాయకులు గొర్ల మహేష్, పశు వైద్య సిబ్బంది హజరత్తయ్య, కృష్ణ మరియు పాడి రైతులు పాల్గొన్నారు

## ...రాష్ట్ర స్థాయి ఆర్చరీ

## పోటీలకు ఎల్ఎపి క్రీడాకారుడు

**గూడూరు, మేజర్‌న్యూస్** జిల్లా స్థాయిలో జరిగిన జూనియర్ ఆర్చరీ పోటీల్లో కాంస్య పతకం సాధించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన చరిత్‌ను పాఠశాల కరస్పాండెంట్ శ్రీకాంత్‌రెడ్డి అభినందించారు. నెల్లూరు నగరం లోని ఏసీ సుబ్బారెడ్డి క్రీడా ప్రగాణంలో "నెల్లూరు జిల్లా ఆర్చరీ అసోసియేషన్" ఆధ్వర్యంలో, జిల్లా జూనియర్ ఆర్చరీ క్రీడా పోటీలు నిర్వహిచారు. ఈ పోటీలలో చిల్లకూరు "లిటిల్ ఏంజెల్స్ పబ్లిక్ స్కూల్" 7వ తరగతి విద్యార్థి కేశర్ల చరిత్ రికర్వ్ రౌండ్ విభాగం లో బ్రాంజ్ మెడల్ సాధించాడు. ఈ సందర్భంగా పాఠశాల కారస్పాండెంట్ శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ తమ పాఠశాల నుంచి అద్భుతమైన ప్రతిభ కనబరచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికవడం గర్వ కారణమన్నారు. ఈ నెల 20 నుండి 24వ తేది వరకు కడప జిల్లా వేంపల్లిలో జరుగు జూనియర్ రాష్ట్ర స్థాయి ఆర్చరీ పోటీలలో పాల్గొనడం ఆనందంగా ఉందని తెలియజేసారు. ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన చరిత్, కోచ్ టి శివ శంకర్ లను ప్రత్యేకంగా అభినందించారు.

## సాయిరాం వృద్ధాశ్రమంలో అన్నదానం



**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్** గూడూరు పట్టణం గమళ్లపాళెంలోని సాయిరాం చారిటీస్ వృద్ధాశ్రమంలో ప్రగతి సేవా సంస్థ ఆధ్వర్యంలో అన్నదాన ంనిర్వహించారు. బుధవారం వల్లంకొండ సుబ్బారావు జ్ఞాపకార్థం కుమారుడు అయిన వల్లంకొండ సురేష్ సహకారంతో అన్నదానం చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు కడివేటి చంద్రశేఖర్, కార్యవర్గ సభ్యులు వాకాటి రామ్మోహన రావు, వాచ్ షాప్ రాము, కోట వెంకటేశ్వర్లు, కుమార్ నాయుడు, వెంకట కృష్ణయ్యా, శ్రీనివాసులు, సతీష్, కార్య నిర్వాహకురాలు కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

## పేదల కోసమే...... జగనన్న ఆరోగ్య సురక్ష .



**ముత్తుకూరు అక్టోబర్ 11 (మేజర్ న్యూస్)** పేదల కోసమే జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం నిర్వహించబడిందని మండల ఎంపీపీ గండవరం సుగుణ అన్నారు. బుధవారం ముసునూరు వారి పాలెం జడ్పీ హైస్కూల్ ప్రాంగణం నందు జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం జరిగింది. స్థానిక సర్పంచ్ మునుకూరు జనార్దన్ రెడ్డి, పైనంపురంకావలి విజయ్ కుమార్ , ఎంపీటీసీ సభ్యులు, వైకాపా బీసీ సంఘం నాయకులు మన్నెం పుట్టయ్య గౌడ్, కార్యకర్తలు, గ్రామ సచివాలయ సిబ్బంది హాజరు కావడం జరిగింది. జరిగినాయి. ఐసిడిఎస్ శాఖ అంగన్వాడి టీచర్స్ పోషకాహారం తయారుచేసి స్టాల్స్ గా చూపెట్టారు. ఈ కార్యక్రమంలో అధికారులు తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులకు
## కౌశల్ సైన్స్ క్విజ్ పోటీలు

**కొండాపురం, మేజర్ న్యూస్ :** భారతీయ విజ్ఞాన మండలి, ఆంధ్రప్రదేశ్ కౌన్సిల్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ సంయుక్తంగా ప్రతి ఏడాది నిర్వహిస్తున్న కౌశల్ సైన్స్ క్విజ్ పోటీలు 2023కు రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభమైనట్లు సీనియర్ ఉపాధ్యాయులు చల్లా చంద్రశేఖర్ రెడ్డి బుధవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలలో పాల్గొనడానికి రాష్ట్రంలోని ప్రభుత్వ రంగహా8,9,10వ తరగతి చదువుతున్న విద్యార్థులు అర్హులు. ఇందులో భాగంగా విద్యార్థులకు క్విజ్, పోస్టర్ ప్రజెంటేషన్ పోటీలను నిర్వహించనున్నారు. ఈ పోటీలు జిల్లా, రాష్ట్రస్థాయిలో నిర్వహిస్తారు. ఇందుకు సంబంధించి రిజిస్ట్రేషన్లు చేసుకోవడానికి చివరి తేదీ నవంబర్ 5. ప్రాథమిక స్థాయి పోటీలను నవంబర్ 21 ,22, 23 తేదీలలో ఆన్లైన్ విధానంలో నిర్వహిస్తారు. జిల్లాస్థాయి పోటీలు డిసెంబర్ 8న ఉంటాయి. రాష్ట్రస్థాయి పోటీలు డిసెంబర్ 29,30 తేదీలలో జరుగుతాయి.హొగణితము సైన్సు, సాంఘిక శాస్త్రం, విజ్ఞాన శాస్త్రంలో భారతీయ శాస్త్రవేత్తల కృషి అనే అంశాలపై పోటీలు ఉంటాయి. జిల్లాస్థాయి పోటీలకు పాఠశాల స్థాయి నుంచి ఉత్తమ ప్రతిభ కనబరిచిన 36 పాఠశాలలను ఎంపిక చేస్తారు. జనరల్ థీమ్ మరియు విజ్ఞాన శాస్త్ర రంగంలో భారతీయ కృషి అనే అంశంపై 8, 9 తరగతుల విద్యార్థులకు పోస్టర్ ప్రజెంటేషన్ పోటీలు కూడా ఉంటాయి. ఒక పాఠశాల నుంచి ఇద్దరు మాత్రమే అనుమతిస్తారు.విజేతలకు సర్టిఫికెట్, నగదు బహుమతి, జ్ఞాపిక అందజేస్తారు. జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతికి రూ.3 వేలు, ద్వితీయ బహుమతికి రూ.2వేలు, తృతీయ బహుమతికి రూ.1వేయి అందజేస్తారు. రాష్ట్రస్థాయి ప్రథమ బహుమతిగా రూ.5 వేలు, ద్వితీయ బహుమతిగా రూ.3వేలు, తృతీయ బహుమతిగా రూ.2 వేలు అందజేస్తారు. రాష్ట్రస్థాయి విజేతలకు బహుమతులను గవర్నర్ చేతుల మీదుగా అందజేస్తారు.

# ప్రతి ఆడబిడ్డ బడి బయట కాకుండా బడిలో ఉండి చదువుకోవాలి.....



### బాల్య వివాహాలను అరికడదాం....
### తాసిల్దార్ నాగరాజు...

**సంగం. మేజర్ న్యూస్.** ప్రతి ఆడబిడ్డ బడి బయట కాకుండా బడిలో ఉండి బాగా చదువుకొని ఉన్నత స్థానానికి వెళ్లాలని మండల తాసిల్దార్ నాగరాజు పేర్కొన్నారు.ఈ సందర్భంగా,సంగం గురుకుల పాఠశాలలో బుధవారం చైతన్య జ్యోతి వెల్ఫేర్ సొసైటీ ఆర్యంలో అంతర్జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా అంబేడ్కర్ గురుకుల పాఠశాలలో నిర్వహించారు.
ఈ కార్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సంగం మండల తహశీల్దార్ నాగరాజు మాట్లాడుతూ మన దేశం లో ఆడపిల్ల అని చిన్నచూపు చూస్తున్నారు అని తెలియజేశారు.అలాగే ఎంతో మంది పిలల్లు అదృశ్యం అవుతున్నారు, బాల్య వివాహాలు పేరుతో ఆడ పిల్లలు చదువు మానేస్తున్నారుఅని అన్నారు. కాబట్టీ ప్రతి ఒక్కరూ బడి బయట కాకుండా బడిలో ఉండి చదువుకునే బాధ్యత మన అందరిపైన ఉంది అని తెలియజేశారు. అనంతరం సంగం గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ పిల్లలు అభివృధి మొదటిగా కుటుంబం నుండి ప్రారంభం అయ్యి స్కూల్ లో లో అభివృధి చెంది సమాజానికి ఒక మైలరాయిగా ఉండాలి అంటే మన అందరి కృషి అవసరమని తెలియజేశారు.అలాగే చైతన్య జ్యోతి వెల్ఫేర్ సొసైటీ ప్రాజెక్టు కోఆర్డినేటర్ మాట్లాడుతూ ప్రస్తుతం మన రాష్ట్రం లో పోల్చుకుంటే మన జిల్లాలో బాల్య వివాహాలు ఎక్కువగా జరుగుతున్నాయి. అలాగే పిల్లల పైన జరుగుతున్న అత్యాచారాలు మరియు బాలకార్మిక నీ అడ్డుకోవాలంటే 1098 చైల్డ్ లైన్ నంబర్ కి కాల్ చేసి తెలియజేయండి. అని పిలుపునిచ్చారు. కొంత వరకు బాలల పైన జరిగే అగాయిత్యాలు ఆదుకోవచ్చు అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సంగం సచివాలయం సిబ్బంది, డి ఆర్ డి ఏ సిబ్బంది, ఐ సి డి ఎస్ సిబ్బంది మరియు స్కూల్ ఉపాధ్యాయులు విద్యార్థినిలు పాల్గొన్నారు.

# విద్యార్థులకు కౌశల్ సైన్స్ క్విజ్ పోటీలు

**కొండాపురం, మేజర్ న్యూస్:** భారతీయ విజ్ఞాన మండలి, ఆంధ్రప్రదేశ్‌కౌన్సిల్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ సంయుక్తంగా ప్రతి ఏడాది నిర్వహిస్తున్న కౌశల్ సైన్స్ క్విజ్ పోటీలు 2023కు రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభమైనట్లు సీనియర్ ఉపాధ్యాయులు చల్లా చంద్రశేఖర్ రెడ్డి బుధవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలలో పాల్గొనడానికి రాష్ట్రంలోని ప్రభుత్వ రంగ 8,9,10వ తరగతి చదువుతున్న విద్యార్థులు అర్హులు. ఇందులో భాగంగా విద్యార్థులకు క్విజ్, పోస్టర్ ప్రజెంటేషన్ పోటీలను నిర్వహించనున్నారు. ఈ పోటీలు జిల్లా, రాష్ట్రస్థాయిలో నిర్వహిస్తారు. ఇందుకు సంబంధించి రిజిస్ట్రేషన్లు చేసుకోవడానికి చివరి తేదీ నవంబర్ 5. ప్రాథమిక స్థాయి పోటీలను నవంబర్ 21 ,22, 23 తేదీలలో ఆన్లైన్ విధానంలో నిర్వహిస్తారు. జిల్లాస్థాయి పోటీలు డిసెంబర్ 8న ఉంటాయి. రాష్ట్రస్థాయి పోటీలు డిసెంబర్ 29,30 తేదీలలో జరుగుతాయి.హొగణితము సైన్సు, సాంఘిక శాస్త్రం, విజ్ఞాన శాస్త్రంలో భారతీయ శాస్త్రవేత్తల కృషి అనే అంశాలపై పోటీలు ఉంటాయి. జిల్లాస్థాయి పోటీలకు పాఠశాల స్థాయి నుంచి ఉత్తమ ప్రతిభ కనబరిచిన 36 పాఠశాలలను ఎంపిక చేస్తారు. జనరల్ థీమ్ మరియు విజ్ఞాన శాస్త్ర రంగంలో భారతీయ కృషి అనే అంశంపై 8, 9 తరగతుల విద్యార్థులకు పోస్టర్ ప్రజెంటేషన్ పోటీలు కూడా



ఉంటాయి. ఒక పాఠశాల నుంచి ఇద్దరు మాత్రమే అనుమతిస్తారు.విజేతలకు సర్టిఫికెట్, నగదు బహుమతి, జ్ఞాపిక అందజేస్తారు. జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతికి రూ.3 వేలు, ద్వితీయ బహుమతికి రూ.2వేలు, తృతీయ బహుమతికి రూ.1వేయి అందజేస్తారు. రాష్ట్రస్థాయి ప్రథమ బహుమతిగా రూ.5 వేలు, ద్వితీయ బహుమతిగా రూ.3వేలు, తృతీయ బహుమతిగా రూ.2 వేలు అందజేస్తారు. రాష్ట్రస్థాయి విజేతలకు బహుమతులను గవర్నర్ చేతుల మీదుగా అందజేస్తారు.

# జగనన్న సురక్షతో కార్పొరేట్ వైద్యం.

**విడవలూరు మేజర్ న్యూస్.**రాష్ట్ర ప్రభుత్వ అమలు చేస్తున్న జగనన్న సురక్ష పథకం ద్వారా పేదలకు కార్పొరేట్ వైద్యం అందిస్తున్నట్లు జడ్పిటిసి తుమ్మల లక్ష్మయ్య అన్నారు మండలంలోని తీర ప్రాంతమైన పెద్ద పాలెం లో బుధవారం జగనన్న సురక్ష కార్యక్రమాలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ క్యాంపు ల ద్వారా బీపీ షుగర్ గుండె సంబంధిత వ్యాధుల పరీక్షలను ఉచితంగా నిర్వహించడంతోపాటు దాదాపు 179 రకాల మందులను ఉచితంగా అందించడం జరుగుతుందన్నారు అంతేకాకుండా అవసరం వారికి కార్పొరేట్ వైద్యం అందించేందుకు వివిధ ఆసుపత్రులకు రిఫర్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముందు ప్రతి గ్రామంలో వాలంటరీలు ప్రతి కుటుంబానికి వెళ్లి ఆ కుటుంబంలో ఏ వ్యాధులతో బాధపడుతున్నారు ఒక సర్వే నిర్వహించామన్నారు. ఈ సర్వే అనుగుణంగా ఆయా వ్యాధిగ్రస్తులకు క్యాంపు ద్వారా ఉచితంగా వైద్య సేవలను అందిస్తున్నామన్నారు దీంతోపాటు ప్రతి క్యాంపు వద్ద అంగనవాడి కార్యకర్తలు



ఆధ్వర్యంలో పౌష్టికాహార అవగాహన సదస్సులను నిర్వహిస్తున్నామన్నారు ఈ కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ బెజవాడ గోవర్ధన్ రెడ్డి నాయకులు అచ్యుత్ రెడ్డి నవీన్ కుమార్ రెడ్డి పోలయ్య శ్రీనివాసులు ఎంపీడీవో శ్రీనివాసులు కార్యదర్శి సుకన్య తదితరులు

## పాతాళపల్లి సురక్షకు విశేష స్పందన

**అనంతసాగరం (మేజర్ న్యూస్)** అనంతసాగరం మండలంలోని పాతాళపల్లి లో బుధవారం ఎంపీడీవో ఏ మధుసూదన్ రావు అధ్యక్షతన జగనన్న సురక్ష కార్యక్రమం. ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి 500 మంది పైగా పాల్గొన్నారు. వివిధ రకాల రక్త పరీక్షలు నిర్వహించి మందుల పంపిణీ చేశారు. పేద బడుగు బలహీనవర్గాల కు రూపాయి కూడా ఖర్చు లేకుండా గ్రామానికి వెళ్లి వైద్య సేవలు అందించిన ఘనత వైసిపి ప్రభుత్వాన్ని దే అని సర్పంచ్ బిజి వేముల ఓబుల రెడ్డి అన్నారు. కార్యక్రమంలో వైద్య, ఆరోగ్య, సచివాలయ సిబ్బంది , వాలంటీర్లు గ్రామస్తులు పాల్గొన్నారు.



# ప్రజారోగ్యం కోసం ప్రతిష్టాత్మకంగా ఆరోగ్య సురక్ష అమలు







## సద్వినియోగం చేసుకోవాలి ప్రజలు

## -ఆర్డీవో, ఎంపిపి

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ప్రజారోగ్యం కోసం ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా జగనన్నఆరోగ్యసురక్ష కార్యక్రమాన్ని అమలుచేస్తుందని ఆత్మకూరు ఆర్డీవో ఎస్.కరుణకుమారి, స్థానిక మండలాధ్యక్షుడు, నెల్లూరు జిల్లా మండలాధ్యక్షుల సంఘ అధ్యక్షుడు కేతా వేణుగోపాల్‌రెడ్డిలు పేర్కొన్నారు. ఆత్మకూరు మండలం వాసిలిలో బుధవారం జగనన్నఆరోగ్యసురక్ష వైద్యశిబిరాన్ని ఎంపిడివో పి.ఐజాక్‌ప్రవీణ్ ఆధ్వర్యంలో నిర్వహించగా సర్పంచ్ చెలికా రమాహరిబాబు ప్రారంభించారు. ముఖ్యఅతిధులుగా కేతా వేణుగోపాల్‌రెడ్డి, కరుణకుమారిలు హాజరయ్యారు. ఈశిబిరంలో వైద్యనిపుణులు ప్రజలకు వైద్యపరిక్షలు నిర్వహించి అవసరమైనవారికి మందులు అందజేశారు. ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ఎన్.కేశవనారాయణమ్మ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కార్యకర్తలు ఏర్పాటుచేసిన ప్రత్యేక పౌష్టికామరా ప్రదర్శనాశిబిరాన్ని అతిధులు పరిశీలించి అత్యంత సంతృప్తి వ్యక్తం చేశారు. సూపర్‌వైజర్ నారాయణమ్మ పౌష్టికాహారం గురించి , ప్రదర్శనలో ఏర్పాటుచేసిన పధార్ధాలగురించి ఆర్డీవో, ఎంపిపి, ఎంపిడివోలకు వివరించారు. ఈసందర్భంగా ఆర్డీవో కరుణకుమారి మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా జగనన్నఆరోగ్యసురక్ష కార్యక్రమాన్ని అమలుచేస్తుందన్నారు. వైద్యశిబిరంలో వైద్యపరిక్షలను, చికిత్సలను పరిశీలించానని, ప్రజలకు ఎంతో ప్రయోజనకరంగా ఉన్నాయన్నారు. మండలాధ్యక్షుడు కేతా వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రంలో ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని నిరంతరం యోచిస్తుంటారని, అందులోభాగంగా గ్రామీణప్రాంతాల్లోనే వైద్యపరిక్షలు, చికిత్సలు అందించేలా జగనన్నఆరోగ్యసురక్ష కార్యక్రమాన్ని రూపొందించి అమలుచేస్తున్నారన్నారు. ఈకార్యక్రమం సక్రమంగా జరగాలని, ప్రజలకు వైద్యసేవలందాలన్న తలంపుతో స్థానిక శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి ప్రత్యేకంగా పర్యవేక్షిస్తున్నారని, శిబిరాల్లో ఆయన కూడా ముమ్మరంగా పాల్గొంటున్నారని వేణుగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ జగనన్నఆరోగ్యసురక్ష శిబిరాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని, ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని ఆయన కోరారు. ఎంపిడివో పి.ఐజాక్‌ప్రవీణ్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రత్యేకంగా జగనన్నఆరోగ్యసురక్ష కార్యక్రమం రూపొందించి వాలెంటీర్లద్వారా గ్రామాల్లో ఇంటింటా సర్వేనిర్వహించి వైద్యసేవలు అవసరమైనవారిని నమోదు చేశారని, సచివాలయ స్థాయిలో ప్రత్యేక వైద్యనిపుణులతో వైద్యశిబిరాలు నిర్వహిస్తున్నామని, ఈ శిబిరాలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఐజాక్‌ప్రవీణ్ కోరారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ చెలికారమాహరిబాబు, మాజీ ఉపసర్పంచ్ గంగా పద్మయ్యనాయుడు, మండల విస్తరణాధికారిణి టి.ఉషారాణి, మండలపరిషత్ కార్యాలయ పాలనాధికారి కె.శ్రీనివాసరావు, మహిమలూరు పి.హెచ్.సి వైద్యాధికారులు డాక్టర్ అనూషా, డాక్టర్ దేవానంద్, వైద్యనిపుణులు, అంగన్‌వాడీ కార్యకర్తలు నరసమ్మ, వెంకటలక్ష్మమ్మ, సరస్వతి, లక్ష్మినారాయణమ్మ, ఏ.మస్తానమ్మ, పంచాయతీ కార్యదర్శి, సచివాలయ సిబ్బంది, వాలెంటీర్లు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# సుస్థిరఅభివృద్ధి లక్ష్యసాధనకు సమన్వయంతో పనిచేయాలి -ఎంపిడివో

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** సుస్థిర అభివృద్ధి లక్ష్యసాధనలకు అధికారులంతా సమన్వయంతో పనిచేయాలని ఆత్మకూరు ఎంపిడివో పి.ఐజాక్‌ప్రవీణ్ కోరారు. సుస్థిరఅభివృద్ధి సాధించడానికి ఉద్దేశించిన పంచాయతీ డెవలప్‌మెంట్‌ఇండెక్స్(పిడిఐ) గురించి అవగాహన కల్పించేలా బుధవారం ఆత్మకూరులోని మండలపరిషత్ కార్యాలయంలో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో ఎంపిడివో ఐజాక్‌ప్రవీణ్ మాట్లాడుతూ పేదరికంలేని మెరుగైన జీవనోపాధుల కల్పన, ఆరోగ్యకరమైన గ్రామం, సమృద్ధిగా నీటిసరఫరాకలిగిన గ్రామం, స్వచ్ఛగ్రామం, చైల్డ్‌ఫ్రెండ్లీ విలేజ్, సామాజికభద్రత కలిగిన గ్రామం, గుడ్‌గవర్నెన్స్ కలిగిన గ్రామం తదితర అంశాలతో అన్ని గ్రామాల్లో ప్రగతి సాధించేలా అన్నిశాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి కార్యక్రమ లక్ష్యాన్ని సాధించాలని, గ్రామాల అభివృద్ధికి తోడ్పడాలని ఆయన కోరారు. ఈ అంశాలన్నింటి వివరాలను పంచాయతీడెవలప్‌మెంట్ ఇండెక్స్‌ను ఆన్‌లైన్‌లో నమోదుచేయాల్సి ఉంటుందన్నారు. అన్నిగ్రామ పంచాయతీలకు సంబంధించిన సమాచారాన్ని మండల స్థాయి అధికారులందరూ ఆయా



గ్రామపంచాయతీ కార్యదర్శులకు అందజేయాల్సి ఉందని ఐజాక్‌ప్రవీణ్ పేర్కొన్నారు. అధికారులందరూ తమశాఖలకు సంబంధించిన సమగ్రసమాచారాన్ని త్వరితగతిన సంబంధిత పంచాయతీ కార్యదర్శులకు అందజేయాలని ఐజాక్‌ప్రవీణ్ కోరారు. ఈసమావేశంలో మండల విస్తరణాధికారిణి టి.ఉషారాణి, ఆర్‌డబ్ల్యుఎస్ ఏయి నయోమి, ఇతర అన్ని శాఖల అధికారులు, పంచాయతీకార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడిపే స్కూళ్ళపై

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** నిబంధనలకు విరుద్ధంగా వాహనాలను నడిపే విద్యాసంస్థలపై రవాణా అధికారులు చర్యలు తీసుకోవాలని ఏబివిపి ఆత్మకూరు బాగ్‌కన్వీనర్ ప్రవీణ్ డిమాండ్ చేశారు. బుధవారం ఆత్మకూరు సమీపంలో ఓ ప్రవేటుస్కూల్ బస్సు ప్రమాదానికి గురైన సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ పలు ప్రవేటు విద్యాసంస్థల వారు పరిమితికిమించి తమ వాహనాల్లో విద్యార్థులను ఎక్కిస్తున్నారన్నారు. తరచూ అనేక ప్రమాద సంఘటనలు జరుగుతున్నాయన్నారు.



తాము పలుదపాలు రవాణా అధికారులకు విన్నవించామని ఆయన తెలిపారు. అయినా ఎలాంటి చర్యలు లేవన్నారు. ప్రవేటు విద్యాసంస్థల వారు అధికంగా ఫీజులు వసూలు చేస్తుంటారని, సరైన సౌకర్యాలు కల్పించడం లేదని ఆయన పేర్కొంటూ నిబంధనలకు విరుద్ధంగా ఉన్న స్కూల్ బస్సులను సీజ్‌చేయాలని ప్రవీణ్ ఎంవిఐను కోరారు. తక్షణ చర్యలు లేకుంటే తాము ఎంవిఐ కార్యాలయం ఎదుట నిరసనకు దిగుతామన్నారు.

## చిన్నారులతో చెలగాటమాడితే కఠిన చర్యలు

## ప్రమాదవాహనాన్ని పరిశీలించిన ఎంవిఐ



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** విద్యాసంస్థల వారు వాహనాలను విధివిధానాలమేరకు నడపకుండా చిన్నారులతో చెలగాటమాడితే కఠినచర్యలు తప్పవని ఆత్మకూరు మోటర్‌వెహికల్ ఇన్స్‌పెక్టర్ రాములు హెచ్చరించారు. బుధవారం ఉదయం స్థానిక సెయింట్‌మేరీస్ స్కూల్ వ్యాన్ మండలంలోని అశ్వనీపురం వద్ద ఓ మహిళను తప్పించేయత్నంలో రోడ్డుదిగి పొలాల్లోకి వెళ్ళింది. అయితే ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరుగలేదు. కాగా ఈసమాచారం అందినవెంటనే హుటాహుటిన ఎంవిఐ రాములు స్కూలుకెళ్ళి వాహనాన్ని తాను స్వయంగా డ్రైవింగ్‌చేసి కండిషన్‌ను పరిశీలించారు. 2వేల రూపాయల జరిమానా విధించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలల, కళాశాలల వాహనాలు కండిషన్‌లో ఉంచాలని, అర్హతకలిగిన డ్రైవర్లనే నియమించుకోవాలని, అధికంగా విద్యార్థులను ఎక్కించరాదని సూచించారు. తాము పదేపదే ఈ సూచనలు చేస్తున్నామని, ఎవరైనా పాటించకుంటే తాము ఆకస్మికదాడులు నిర్వహించి తప్పిదాలను గుర్తించి కఠిన చర్యలు తీసుకుంటామని ఎంవిఐ రాములు వెల్లడించారు.

## ఆత్మకూరు తహాశిల్దారుగా జగదీష్‌బాబు



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు మండల తహాశిల్దారుగా వి.జగదీష్‌బాబు నియమితులై బాధ్యతలు స్వీకరించారు. ఆత్మకూరు తహాశిల్దారుగా పనిచేస్తున్న పి.లక్ష్మినరశింహంను ప్రభుత్వానికి సరెండర్‌చేస్తూ జిల్లా కలెక్టర్ పి.హరినారాయణన్ ఇటీవల నిర్ణయం తీసుకోవడం, ఆత్మకూరు ఇన్‌చార్జ్ తహాశిల్దారుగా స్థానిక డిటి రాజేష్ వ్యవహరించడం, నాలుగురోజుల క్రితమే జగదీష్‌బాబును ఆత్మకూరు తహాశిల్దారుగా నియమించడం తెల్సిందే. కాగా జగదీష్‌బాబు మంగళవారం తహాశిల్దారుగా బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఉదయగిరి, వరికుంటపాడుల్లో తహాశిల్దారుగా పనిచేసిన జగదీష్‌బాబు ఆత్మకూరు తహాశిల్దారుగా నియమితులయ్యారు. ఆయనను కార్యాలయ సిబ్బంది,డిటి, విఆర్వోలు, తదితరులు ఆయనను అభినందించి స్వాగతం పలికారు.

## తహాశిల్దారును సన్మానించిన “సోమా”



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు తహాశిల్దారుగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన వి.జగదీష్‌బాబును బుధవారం ఆంధ్రప్రదేశ్‌యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఏపిడియుడబ్ల్యుజె) జిల్లా ఉపాధ్యక్షుడు, ఎల్‌ఆర్‌పల్లి జెడ్పిహైస్కూల్ ఎగ్జిక్యూటివ్ కమిటీ చైర్మెన్, శ్రీరామానాట్యమండలి అధ్యక్షుడు సోమా వెంకటసుబ్బయ్య, ఆయన సోదరి,స్థానిక మున్సిపల్ కార్యాలయం ఆవరణలోని సచివాలయ విఆర్వో సోమా విజయలక్ష్మిలు ఘనంగా సన్మానించారు. వారు జగదీష్‌బాబును శాలువా,పుష్పగుచ్ఛంలతో సన్మానించి ఆత్మకూరుకు నూతన తహాశిల్దారుగా నియమితులై బాధ్యతలు స్వీకరించడం సంతోషదాయకం అంటూ అభినందనలు తెలిపారు. తహాశిల్దారు విధుల నిర్వహణలో విజయవంతంగా కొనసాగాలని, రెవిన్యూ సమస్యలను పరిష్కారం చూపాలని వారు ఆకాంక్షించారు. ఆయనకు వెంకటసుబ్బయ్య, విజయలక్ష్మిలు ఆల్‌దిబెస్ట్ తెలిపారు.

## ఆత్మకూరులో ఎమ్మెల్యే "మేకపాటి" పర్యటననేడే



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి గురువారం ఆత్మకూరు పట్టణంలో పర్యటించనున్నారని ఆయన కార్యాలయ సిబ్బంది తెలిపారు. గురువారం ఉదయం 10గంటలకు స్థానిక ఎంజిఆర్ మున్సిపల్ బస్టాండుసమీపంలో మెప్మా ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఆహా కార్యంటిన్, అర్బన్‌మార్కెట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో విక్రమ్‌రెడ్డి పాల్గొంటారన్నారు. వాటిని ప్రారంభించిన అనంతరం స్థానిక అర్బన్‌హెల్త్‌సెంటర్ వద్ద జరుగు జగనన్నఆరోగ్యసురక్ష వైద్యశిబిరంలో ఎమ్మెల్యే మేకపాటి పాల్గొంటారన్నారు. మధ్యాహ్నం 3.30గంటలకు నెల్లూరులోని విపిఆర్ కన్వెన్షన్‌హాల్‌లో వైసిపి రీజనల్‌కోఆర్డినేటర్, ఎంపి విజయసాయిరెడ్డి నిర్వహించనున్న ఆత్మకూరు నియోజకవర్గ వైసిపి సమావేశంలో విక్రమ్‌రెడ్డి పాల్గొంటారని వారు తెలిపారు. ఈకార్యక్రమాలకు అధికారులు, ప్రజాప్రతినిధులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హాజరుకావాలని వారు కోరారు.

## మద్యం మత్తులో గడ్డి మందు తాగి మృతి



**కావలి మేజర్ న్యూస్:** కావలి అందిన సమాచారం మేరకు పట్టణం బుడమగుంట గ్రామంలో నివసిస్తున్న, పోతిబోగు పోలయ్య ట్రాక్టర్ డ్రైవర్ గా పనిచేస్తున్నాడు. ఆయనకి ఒక భార్య ఒక కుమారుడు సంతానం పోలయ్య మద్యం తాగినప్పుడు తను పిచ్చిపిచ్చిగా తనలో తాను మాట్లాడుకుంటూ, అనంతరం మత్తు దిగిన తర్వాత మామూలుగా ఉంటున్నట్లు వారి భార్య విజయమ్మ చెప్పగా అదేవిధంగా పదో తేదీ అంటే మంగళవారం ప్రతిరోజు లాగానే సాయంత్రం సుమారు నాలుగు గంటల సమయంలో మద్యం సేవించి ఏమి తాగుతున్నాడో తెలియని స్థితిలో పొలానికి తెచ్చి పెట్టుకున్న గడ్డి మందును తాగినట్లు సమాచారం విషయం తెలుసుకున్న వెంటనే వారు ప్రభుత్వ ఏరియా వైద్యశాల చేర్పించడం జరిగింది. మెరుగైన వైద్యం కోసం నెల్లూరు ప్రభుత్వ వైద్యశాలకు కు తరలించారు చికిత్స పొందుతూ బుధవారం చనిపోయారు. కావలి రూరల్ ఎస్సై సుమన్ ఫిర్యాదు తీసుకొని కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## జనసేన కార్యకర్తకు పదివేలు ఆర్థిక సహాయం చేసిన సిద్దు.

## పేదవారికి సహాయం చేయడమే నా లక్ష్యం.



**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో బుధవారం కొత్త శివాలయం ప్రాంతానికి చెందిన జనసేన కార్యకర్త గోచిపాతల శ్రీనివాసులుకి ప్రమాదానికిగురై రెండు కాళ్లు నడవలేని స్థితిలో గత మూడు సంవత్సరాలనుండి మంచానికే పరిమితం అయ్యారు కుటుంబం గడవడం కష్టంగా తయారైనది. ఈ విషయం తెలుసుకున్న కావలి జనసేన నాయకుడు సిద్దు సహకారంతో తోట శేషయ్య,బెల్లంకొండ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో 10వేలు ఆర్థిక సహాయం చేశారు.ఈ కార్యక్రమంలో జనసేన యువ నాయకులు సురేంద్ర,సాయి,బాలు, ప్రవీణ్,సలీం ,జోషి,కమల్,మరియు వీర మహిళలు పాల్గొన్నారు.

# దసరా ఆఫర్లను సద్వినియోగం చేసుకోవాలి : కొండా నిరంజన్ రెడ్డి



**నెల్లూరు కలెక్టరేట్ ( మేజర్ న్యూస్)** 2023 దసరా ధమాకా ఆఫర్లను వాహన ప్రియులు సద్వినియోగించుకోవాలని భార్గవి ఆటో మొబైల్స్ అధినేత కొండా నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు. నెల్లూరు నగరంలోని స్థానిక వి ఆర్ సి కళాశాల మైదానంలో ఈనెల 11 ,12 న బుధ గురువారాలలో నిర్వహిస్తున్న ఫోర్ వీలర్స్ వాహనాల ఎగ్జిబిషన్ కం సేల్ నుఏపీఐఐసీ బ్రహ్మయ్య, కొండా నిరంజన్ రెడ్డి లు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండు రోజులుగా నిర్వహించు ఎగ్జిబిషన్ కం సేల్ కార్యక్రమంలో భాగంగా 60 వేల నుండి 70 వేల వరకు దసరా ధమాకా ఆఫర్లను ప్రకటించామని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగించుకోవాల్సిందిగా సింహపురి వాహన ప్రియులకు పిలుపునిచ్చారు. గత 26 సంవత్సరాలుగా వాహనాల అమ్మకాలు రంగంలో భార్గవి ఆటోమొబైల్స్ ఒక ప్రత్యేకత కలిగి ఉందన్నారు. స్పాట్ సేల్ గాని, ఫైనాన్షియల్ సేల్ గాని ఏదైనా రూపంలో వెహికల్ కొనుగోలు చేసిన వారికి అదనపు బహుమతులు ఉంటాయని తెలిపారు. కొండా ఈశ్వర్ పాల్గొన్నారు.

## సర్కార్ పాఠశాలలో పేద విద్యార్థుల బోధనకు ఉపాధ్యాయుల కొరత

**వాకాడు మేజర్ న్యూస్** వాకాడు.. మండలంలోని తీర ప్రాంత గ్రామమైన వల్లమేడు లోని మండల పరిషత్ ప్రాథమిక కొన్నత పాఠశాల నందు 1వ తరగతి నుంచి 8వ తరగతి వరకు తరగతుల వారీగా... విద్యార్థుల సంఖ్య 67 మంది కలిగి ఉన్నారు, అయితే ప్రభుత్వ పాఠశాలలో ప్రస్తుతం అమల్లో ఉన్న నిబంధనల మేరకు 1- 19 వారీగా విద్యార్థులకు ఆ పాఠశాలలో ఒక ప్రధానోపాధ్యాయుడిని ముగ్గురు ఉపాధ్యాయులు నియామకం కలిగి ఉండాలి అయితే నేడు ఆ పాఠశాలలో ఒక ప్రధానోపాధ్యాయులు ఒక ఉపాధ్యాయుని మాత్రమే విధులు నిర్వహిస్తున్నారు, ప్రధానోపాధ్యాయులు పాఠశాల కార్యనిర్వహణ పాఠశాల పర్యవేక్షణ, మధ్యాహ్న భోజనం, విద్యార్థులు హాజరు... విధులు నందు కార్యచరణ, రికార్డులు, పాఠశాల సమాచార నివేదికను అధికారులకు పంపటకు కాలయవ్వది ఎక్కువ జరుగును, తగిన ఒకటో తరగతి నుండి 8వ తరగతి లకు దాదాపు 40 సబ్జెక్టులు మధ్య తరగతులన్నీ బోధన పాఠ్యంశాల వారీగా చెప్పటకు ఒక ఉపాధ్యాయుని మీద అధిక భారం ఉపాధ్యాయునికి గుదిబండగా ఉండటం వల్ల తరగతుల వారీగా బోధన పాఠ్యప్రణాళికల ప్రకారం జరగటం లేదని అందుకు కారణం ఉపాధ్యాయుల కొరత వల్ల విద్యార్థులు తరగతికి తగిన విధంగా విద్యలో పురోగతి లేదని, విద్యార్థుల తంద్రులు ఆవేదనను వ్యక్తపరిచారు. గతంలో పాఠశాలలో సంపూర్ణ స్థాయిలో ఉపాధ్యాయులు ఉండటంతో విద్యార్థుల సంఖ్య 80 నుంచి 100 మధ్యలో



విద్యార్థుల ప్రగతి పాఠశాల పురోగతిలో ఉండేది... అయితే ఉపాధ్యాయుల కొరత విద్యార్థుల వెనుకబాటు తనాన్ని గుర్తించిన తల్లిదండ్రులు తమ పిల్లలను బయటి ప్రాంతాల పాఠశాలలో చేర్పించుకోవడం జరిగింది. ఇలాగే కొనసాగితే మా పాఠశాల ఉనికి కోల్పోతుందని ప్రాథమిక స్థాయి లోనే ఈ పోటీ విద్యా ప్రపంచంలో పేద బిడ్డలు భవిష్యత్తు కాలరాయపడుతుందని గ్రామస్తులు కూడా ఆవేదనను వ్యక్తపరుస్తున్నారు... ప్రభుత్వం నాడు నేడు కార్యక్రమంతో పాఠశాలలో భౌతిక వనరులు సమకూర్చి భవనాలను మెరుగుపరిచి మంచి పౌష్టిక ఆహారం ఇన్ని వసతులు కల్పించిన ప్రభుత్వం పాఠశాలలో విద్యాబోధన చేస్తున్న గిరిజన, హరిజన పేద పిల్లల ను ప్రతిభావంతులైన విద్యార్థులుగా తీర్చిదిద్దడానికి విద్యార్థుల సంఖ్య ప్రకారం ఉపాధ్యాయ నియామకం జరగలేదు, విద్యార్థులకు ప్రభుత్వం మంచి భవిష్యత్తును అందించడంపై కలెక్టర్ వారు సంబంధిత అధికారులు స్పందించి పిల్లల భవిష్యత్తుకు న్యాయం చేయగలరని తల్లిదండ్రులు అధికారులను కోరుకుంటున్నారు.

# బదిలీ అయిన ఉపాధ్యాయులకు ఘన సన్మానం

**కొండాపురం మేజర్ న్యూస్** గరిమెనపెంట ఉన్నత పాఠశాలలో విధులు నిర్వర్తించి బదిలీ పై వెళ్లిన ఉపాధ్యాయులు మల్లిఖార్జున స్వామి, నాగశంకర్, ఉరగేంద్ర ప్రతాప్,మాలకొండయ్య, పద్మావతి లను పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు, పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ సంధ్బంగా ప్రధానోపాధ్యాయులు చంద్ర శేఖర్ మాట్లాడుతూ బదిలీ పై వెళ్లిన ఉపాధ్యాయులు వారి విధులను చాలా ఉన్నతంగా సమర్థవంతంగా నిర్వహించి ,విద్యార్థుల భవష్యత్తును తీర్చిదిద్దే విధంగా పనిచేశారని వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో



ఉపాధ్యాయులు మాల్యాద్రి, రామకృష్ణ,సురేష్,రమేష్, మల్లిఖార్జున,చెన్నారెడ్డి, లక్ష్మికుమారి లు, గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్షను సద్వినియోగం చేసుకోండి

**వింజమూరు మేజర్ న్యూస్**జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగపరుచుకోవాలని జడ్పిటిసి సభ్యులు గణపం బాలకృష్ణారెడ్డి తెలిపారు బుధవారం పంచాయతీ పరిధిలోని నాలుగవ సచివాలయ పరిధి అరుంధతి వాడలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రాష్ట్రంలో ఏ కుటుంబం కూడా అనారోగ్యం బారిన పడకూడదని జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని అమలు చేస్తుందని ఆయన తెలిపారు ముందుగా వాలంటీర్లు వైద్య సిబ్బంది ప్రతి గడపకు వెళ్లి ప్రజలకు అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించి ప్రతి ఒక్కరికి ఏడూ కీలక వైద్య పరీక్షలు నిర్వహించి అనారోగ్య సమస్యలు ఉంటే ఆ సచివాలయ పరిధిలో నిర్వహించే జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరానికి విచ్చేయాలని ముందుగా టోకెన్లను అందజేస్తున్నారన్నారు ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు మధుమోహన్ రెడ్డి సుజన పవన్ కుమార్ డాక్టర్ లక్ష్మీ ప్రియా డాక్టర్ ఉస్మా నవాజ్ ఐసిడిఎస్ సూపర్వైజర్ శ్రీదేవి సొసైటీ చైర్మన్ మలిరెడ్డి విజయ్ కుమార్ రెడ్డి వైద్య ఆరోగ్య సిబ్బంది సచివాలయం సిబ్బంది వాలంటీర్ల గ్రామస్తులు

## కడనూతల జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం ఇద్దరు మృతి.



**బోగోలు మేజర్ న్యూస్:-**బోగోలు మండలం కడనూతల జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం ఇద్దరు మృతి.మృతుల పేర్లు :1. %ం%. సుబ్బరాజు,65 సం,నిడమర్రు గ్రామం, వెస్ట్ గోదావరి జిల్లా2. రామానాయుడు, 65 సం,వేమూలూరు గ్రామం, కొవ్వూరు మండలం తూర్పు గోదావరి జిల్లాఅను వారు వారి గ్రామాల నుండి తిరుమల కి 6.10.23 దినం బయలు దేరి నడుచుకుంటూ వెళ్తు బుధవారం మధ్యాహ్నం కడనూతల చెరువు కట్ట వద్ద రోడ్డు ప్రక్కన కూర్చుని సేద తీరు చుండగా మద్రాస్ నుండి ఒంగోలు వైపు వెళ్లుచున్న %ఒచీ 12 ూ% 7039 నెంబర్ గల లారీ డ్రైవర్ లారీ నీ అతివేగం, అజాగ్రత్తగా నడిపి పై వారిని మరియు పక్కనే ఆగి ఉన్న లారిని గుద్దగా పై వారు అక్కడిక్కడే మృతి చెందిన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు పోలీసులు

## సెల్ టవర్ ను అడ్డుకున్న స్థానికులు



**బుచ్చిరెడ్డిపాలెం మేజర్ న్యూస్** బుచ్చిరెడ్డిపాలెం పట్టణంలోని భగత్ సింగ్ కాలనీలో సెల్ టవర్ ను ఇక్కడ పెట్టకూడదు అంటూ అక్కడి వారు ఆందోళనకు దిగారు. స్థానికుల కథనం మేరకు భగత్ సింగ్ కాలనీలో ఓ కానిస్టేబుల్ ఇల్లు నిర్మించుకొని అక్కడ నివాసం ఉంటున్నాడు. తన ఇంటి పైన జియో సెల్ టవర్ ను పెట్టేందుకు కంపెనీ వారితో ఒప్పందం కుదుర్చుకున్నాడు. కానీ ఆ ప్రాంతంలో ఎన్నో కుటుంబాలు అక్కడ నివాసం ఉంటున్నారు. సెల్ టవర్ కాలుష్యం వల్ల తమ ఆరోగ్యాలు, వారి పిల్లల ఆరోగ్యాలు అనారోగ్యానికి గురవుతాయని సెల్ టవర్ ను ఇక్కడ అమర్చేందుకు వీలు లేదని ఆందోళనకు దిగారు.

# కోగిలిలో జగనన్న సురక్ష కార్యక్రమం.

### ఆరోగ్యానికి భరోసా జగనన్నకే సాధ్యం:తిరుపతి జిల్లా వక్ఫ్ బోర్డు డైరెక్టర్ ఎస్కే అబ్దుల్ రెహమాన్.

**చిట్టమూరు మేజర్ న్యూస్** చిట్టమూరు మండలం కోగిలిలో బుధవారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. తిరుపతి జిల్లా వక్ఫ్ బోర్డు డైరెక్టర్ ఎస్ కె అబ్దుల్ రెహమాన్ ఈ కార్యక్రమానికి హాజరైయ్యారు.ప్రతి పేదవాడి ఆరోగ్యానికి భరోసా కల్పించేందుకు జగనన్న సురక్ష కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు చెప్పిన ఆయన అందరికీ ఆరోగ్య సేవలు అందించాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నారన్నారు. నిరుపేదలకు సైతం కార్పొరేట్ వైద్య సేవలందాలని ముఖ్యమంత్రి చిత్తశుద్ధితో సురక్ష కార్యక్రమాన్ని చేపట్టారన్నారు.వైద్య సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.పేదల సంక్షేమం,అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తున్న



ముఖ్యమంత్రిని 2024 ఎన్నికల్లో ఆశీర్వదించాలన్నారు.ఈ కార్యక్రమంలో కోగిలి సచివాలయ కన్వీనర్ ఖాదర్ వల్లీ,పలువురు ఉన్నారు.

# బాబుతో నేను కార్యక్రమం

**వింజమూరు మేజర్ న్యూస్** వింజమూరు పంచాయతీ పరిధిలోని ప్రాంతాలలో మండల తెలుగుదేశం కన్వీనర్ గొంగటి రఘునాథరెడ్డి జిల్లా కార్యనిర్వాహ కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు యాదవ్ పట్టణ అధ్యక్షులు కోదూరు నాగిరెడ్డి ఆధ్వర్యంలో బాబుతో నేను కార్యక్రమాన్ని నిర్వహించారు అందులో భాగంగా స్థానిక సుజాతనగర్ కాలనీ నిలబడటం ఉండదు ప్రాంతాలలో తెలుగుదేశం జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ కరపత్రాలను ఇంటింటికి అందజేశారు అదేవిధంగా కరపత్రంలో ఉన్న ఫోన్ నెంబర్ కు మిస్డ్ కాల్ ను ఇప్పించారు మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో అనూహ్యస్పందన వచ్చిందని ప్రతి ఒక్కరూ చంద్రబాబు నాయుడు అరెస్టును ఖండిస్తూ ప్రజలే ఆవేదనను వ్యక్తం చేస్తున్నారన్నారు ఏ తప్పు చేయకుండా ఎఫ్ఐఆర్ లో పేరు లేకుండా ఎలాంటి ఆధారాలు లేకుండా కేవలం 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పని చేసి జెడ్ కేటగిరీలో ఉన్న ఒక ప్రతిపక్ష నాయకుడిని కక్షపూరితంగా అరెస్టు చేయడం మేము జీర్ణించుకోలేకుండా ఉన్నామని ప్రజలు చెప్పడంతో మాకు ఎంతో బలాన్ని ఇస్తుందని అన్నారు అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ కు దిశా దశ నిర్దేశిస్తూ అభివృద్ధి పథంలో పయనింపజేస్తూ విజినరీ కలిగిన ఒక ముఖ్యమంత్రిగా 14 సంవత్సరాలు పరిపాలన సాగించి భారతదేశంలోనే కాకుండా ప్రపంచ దేశాలలో కూడా తన యొక్క విజనరీని చాటు చెప్పిన వ్యక్తిగా నిలిచారన్నారు ఈరోజు ఒక వరవడిని సృష్టిస్తూ ఒకే ఒక వ్యక్తి కోసం జిల్లాలు రాష్ట్రాలు కాకుండా యావత్ ప్రపంచ దేశాలు అన్నీ కూడా ముక్తకంఠంతో చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తున్నాయని అయినా ఈ ప్రభుత్వానికి ఎలాంటి చలనం లేదన్నారు రాష్ట్రంలో



రాజ్యాంగ వ్యవస్థ ఉందా అదే విధంగా గవర్నర్ వ్యవస్థ కూడా ఏమైపోయిందని ఆయన ఆవేదన భరితంగా అన్నారు 2024 ఎన్నికలలో ప్రజలంతా ఒక్కటై నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు ప్రజలే ఈ విషయాన్ని తెలియజేస్తున్నారని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో దంతులూరు వెంకటేశ్వరరావు గూడా నర్సారెడ్డి కొండపల్లి వెంకటేశ్వర నాయుడు షేక్ మహబూబ్ బాషా గురజాల వాసు నాయుడు పెరుమాళ్ళు తిరుపతి ఆచారి మంచాల శ్రీనివాసులు నాయుడు పెద్దేటి చెన్నయ్య ఆరికొండ శ్రీనివాసులు ఏగినేని శ్రీనివాసులు చావా మహేంద్ర ఎం వెంకటేశ్వర్లు యాదవ్ చెన్నుపాటి ప్రసాద్ వెంకటేశ్వర్లు పాములపాటి మాల్యాద్రి మాధవ జనసేన యువత షేక్ ఇమ్రాన్ షేక్ సుభాని తదితరులు ఉన్నారు

# మార్షల్ ఆర్ట్స్ లో శ్రీ గాయత్రి విద్యార్థుల ప్రతిభ..

### జోనల్ లెవల్ లో ముగ్గురికి బంగారు, ఇద్దరికి వెండి పతకాలు..

**పొదలకూరు మేజర్ న్యూస్..**స్థానిక శ్రీ గాయత్రి విద్యామందిర్ విద్యార్థులు మరోసారి తమ ప్రతిభ కనబరిచారు. చదువులోనే కాదు, ఆటపోటీల్లో కూడా తమకు తిరుగులేదని నిరూపించారు. బుధవారం నెల్లూరు నగరంలోని టౌన్ హాల్ లో జరిగిన మొదటి జోనల్ లెవల్ స్కా మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్ షిప్ 2023-24 లో పొదలకూరు కు చెందిన శ్రీ గాయత్రి విద్యార్థులు పాల్గొని అత్యంత ప్రతిభ కనబరిచారు. నిత్య వైష్ణవి, కుషాల్, అమృత లు గోల్డ్ మెడల్ సాధించగా, హర్మి, మేఘన సిల్వర్ మెడల్ సాధించినట్లు నిర్వాహకులు తెలిపారు. వీరికి ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం వీరిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ చైతన్య కుమార్ రెడ్డి, ప్రిన్సిపాల్ చంద్రబాబు, ఉపాధ్యాయులు ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.



### అమ్మవారి సేవలో ప్రముఖులు

**బుచ్చిరెడ్డిపాలెం మేజర్ న్యూస్** బుచ్చిరెడ్డిపాలెం మండలం జొన్నవాడ గ్రామంలో కొలువుదీరిన శ్రీ మల్లికార్జున సమేత కామాక్షితాయి అమ్మవారిని బుధవారం నాడు స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా. అమరావతి సర్కిల్. జనరల్ మేనేజర్ శ్రీ సంజయ్ కుమార్ , డిప్యూటీ జనరల్ మేనేజర్ వరద రాజన్ , రీజినల్ మేనేజర్ శ్రీనివాస రావు , అసిస్టెంట్ జనరల్ మేనేజర్ శ్రీమతి లక్ష్మీ మేడం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా దేవస్థాన చైర్మన్ పుట్టా లక్ష్మీ సుబ్రహ్మణ్యం నాయుడు దంపతులు మరియు దేవస్థాన కార్యనిర్వహణాధికారి విరుపావర్ఝుల గిరికృష్ణ అతిథులను ఆలయ మర్యాదలతో స్వాగతించి శ్రీ లక్ష్మీ గణపతి స్వామి వారికి, శ్రీ మల్లికార్జున



స్వామి వారికి, శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి, శ్రీ కామాక్షితాయి అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిపించారు. అనంతరం అతిధులను శేషవస్త్రంతో సత్కరించి, ప్రసాదములు అందచేశారు. ఆలయ అర్చకులు వేదాశీర్వచనం అందజేశారు.

## నందవరంలో జగనన్న సురక్ష



**మర్రిపాడు మేజర్ న్యూస్:** మర్రిపాడు మండలంలోని నందవరం గ్రామంలో బుధవారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఎంపీడీవో నాగమణి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగాపలు రకాల వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు. బిపి షుగర్లతో పాటు పలు రకాల మందులను కూడా పంపిణీ చేస్తారన్నారు. అంతేకాకుండా అంగనవాడి కి సంబంధించి పలు రకాల ఆహార పదార్థాల వినియోగాన్ని తెలుపుతారన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ కన్వీనర్ బొర్రా వెంకటసుబ్బారెడ్డి మాజీ కన్వీనర్ గంగవరపు శ్రీనివాసులు నాయుడు మాజీ మండల ఉపాధ్యక్షులు కోనంకి శ్రీనివాసులు నాయుడు భీమవరం సొసైటీ ప్రెసిడెంట్ సోమల మాధవరెడ్డి నందవరం వైసీపీ నాయకులు ఒంటెద్దు కృష్ణారెడ్డి గాలిబోయిన రామ్మోహన్ తదితర నాయకులు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే మేకపాటి అన్నకు రుణపడి ఉంటా... జి.పి అబ్జర్వర్ గా ఎస్.కె జహంగీర్...



**సంగం. మేజర్న్యూస్** నాపై నమ్మకం,ఉంచి అనుముస ముద్రం పేట జి.పి.అబ్జర్వరు గా ఎస్.కె జహంగీర్ అను నన్ను నియమించిన ఆత్మకూరునియోజకవర్గ శాసనసభ్యులుమేకపాటి విక్రమ్ రెడ్డి కిఎప్పటికీ రుణపడి ఉంటాననితెలియజేశారు. ఈసందర్భంగా బుధవారం మండల కేంద్రమైనసంగం బంగ్లా సెంటర్ వద్దమీడియాతో జహంగీర్,మాట్లాడుతూ స్వర్గీయమేక పాటిగౌతంరెడ్డి,నా టినుండివైఎస్ఆర్సిపి పార్టీకివిధేయుడుగా, నమ్మకంగా, పార్టీకోసం పనిచేసినందుకుఈరోజు జిపి అబ్జర్వర్గగాగౌరవం దక్కిందని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. 2024 ఎన్నికల్లోపార్టీ కోసం అహర్నిశలు గెలుపు కోసం కట్టుబడి ఉండి, పార్టీని ముందుకు తీసుకెళ్తామనితెలిపారు. అలాగే రాబోయే ఎన్నికల్లో వైఎస్ఆర్సీపి అధినేత రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్జగన్మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్య మంత్రిగా గెలిపించు కోవలసిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.అలాగే,ఆత్మకూరు నియోజకవర్గ ఎమ్మెల్యేమేకపాటి విక్రమ్ రెడ్డిని రాబోయే,ఎన్నికల్లో అత్యంత మెజార్టీతో,గె గలిపించుకొనిమంత్రి పదవి వచ్చేవరకుపోరాటం ,చేస్తామని తెలియజేశారు. అలాగే ఇంత గొప్పతనాన్ని,గౌరవాన్ని,సహాయ సహకారాలు అందించిన సంగంమండల వైసిపి సీనియర్ నాయకులు కంటాబత్తిన రఘునాథ రెడ్డి కి, సంగం మండల కన్వీనర్.పులగం శంకర్రెడ్డికినాహృదయపూర్వక కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియజేశారు.నాకు,అప్పగించిన ఈ బాధ్యతను మనస్ఫూర్తిగా బాధ్యతతో నిర్వహిస్తాను అని మరొక్కసారి కృతజ్ఞతతోతెలియజేశారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.



**నెల్లూరు మేజర్ న్యూస్ జనసేన పార్టీ నెల్లూరు నగర ప్రధాన కార్యదర్శిగా క్రియాశీలకంగా వ్యవహరించిన మీదూరు వర కుమార్ భౌతిక గాయాన్ని జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ వారి టీం సభ్యులు వారి నివాసం కబాడీ పాలెం నందు సందర్శించి వారి పవిత్ర ఆత్మ కు శాంతి చేకూరాలని నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతి తెలపడం జరిగింది.**

## ఆహార భద్రత శాఖ ప్రతినిధులమంటూ నగదు వసూలు.



**ఉదయగిరి మేజర్ న్యూస్.** ఉదయగిరి పట్టణంలో బుధవారం ఆహార భద్రత శాఖ ప్రతినిధుల మంటూ కొందరు దుకాణాల్లో నగదు వసూళ్లకు పాల్పడిన సంఘటన బుధవారం చోటు చేసుకుంది స్వచ్ఛంద సంస్థకు చెందిన ఇద్దరు ఉదయగిరి కి వచ్చి తాము ఆహార భద్రత శాఖ ప్రతినిధుల మని అందుకు సంబంధించిన నిబంధనలు తెలియజేస్తూ శిక్షణ ఇస్తామని వ్యాపారస్తులకు చెప్పారు అందుకు ఒక్కో వ్యాపారస్తుడు 2450 రూపాయల నగదు చెల్లించాలని వారు సూచించారు అనుమానం వచ్చిన వ్యాపారస్తులు మీడియాకు సమాచారం అందించారు మీడియా వారిని ప్రశ్నించగా ఆహార భద్రత శాఖ నుంచి వచ్చామని అందుకు సంబంధించిన పత్రాన్ని వారు సూచించారు చూపించారు ఈ లేదు విషయంపై ఫుడ్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరరావు తో మాట్లాడగా వారు ఆహార భద్రత విషయాలపై వ్యాపారులకు అవగాహన కల్పించాల్సి ఉందన్నారువా రు ఎలాంటి నగదు వసూలు చేయరాదన్నారు.

## వరకవిపూడిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం



**తోటపల్లి గూడూరు మేజర్ న్యూస్ :**తోటపల్లి గూడూరు మండలం వరకవిపూడి సచివాలయ పరిధిలో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వేలో గుర్తించిన 1045 కుటుంబాలను గుర్తించి అవసరమైన వారికి ఉచితంగా అన్ని రకాల చికిత్సలు సంబంధిత వైద్యుల ద్వారా నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల వైఎస్సార్సీపీ కన్వీనర్ ఉప్పల శంకరయ్య గౌడ్ స్థానిక సర్పంచ్ ఇసనాక రమేష్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపు ద్వారా ఎంతోమందికి చికిత్స లు అందించడం ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి దూరదృష్టే కారణమన్నారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన రెడ్డి నియోజకవర్గంలో చేస్తున్న కృషిని వారు కొనియాడారు . రానున్న ఎన్నికలలో తిరిగి వైకాపా అధికారంలోకి రాగలదన్న ధీమా వ్యక్తం చేశారు. దాదాపు 500 మందికి పైగా చికిత్సలు పొందినట్లు వారు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఉప్పల స్వర్ణలత తహసిల్దార్ లావణ్య ఎంపీడీఓ హేమలత ఈవో పి ఆర్ డి నారాయణ రెడ్డి వరిగొండ పీహెచ్సీ వైద్యులు డాక్టర్ నరసింహారావు సెక్రటరీ శివ జ్యోతి స్థానిక నేతలు కూరపాటి వెంకట కృష్ణారెడ్డి కాకుటూరు సుమన్ రెడ్డి వైద్య ఆరోగ్య సచివాలయ వాలంటీర్ సిబ్బంది స్థానికులు పాల్గొన్నారు.

## ఆరోగ్యాంధ్రప్రదేశ్ జగనన్న ఆరోగ్య సురక్ష లక్ష్యం

**కోట మేజర్ న్యూస్** ఆరోగ్య ఆంధ్ర ప్రదేశ్ చేయడమే జగనన్న ఆరోగ్య సురక్ష లక్ష్యమని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీరామ్ గురుస్వామి అన్నారు. మండల పరిధిలోని కేశవరం సచివాలయంలో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గురుస్వామి మాట్లాడుతూ అట్టడుగున ఉన్న పేద బడుగు బలహీన వర్గాల ప్రజలు ఆరోగ్యంగా సంతోషంగా ఉండాలని సదుద్దేశంతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఈ కార్యక్రమం చేపట్టడం జరిగింది ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆరోగ్యవంతులుగా ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ పద్మావతి, వైసీపీ నాయకులు ఉలవకాయల ప్రసాద్, స్పెషలిస్ట్ వైద్యాధికారులు, సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# వాకాడు మండలం నెల్లిపూడి గ్రామంలో ఆలయ భూములు కవులు వేలం పాటలు



**వాకాడు మేజర్ న్యూస్** తిరుపతి జిల్లా వాకాడు మండలం నెల్లిపూడి గ్రామపంచాయతీ పరిధిలోని స్వర్ణముఖి నది ఒడ్డున వెలసి ఉన్న జలసిద్వేశ్వర స్వామి ఆలయానికి చెందన భూములకు సంబంధించి బుధవారం కౌలు వేలం పాటలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ సిహెచ్ శ్రీనివాస్ బాబు మాట్లాడుతూ గతంలో జరిగిన కవులు వేలం పాటల్లో రెండు లక్షల 30000 రూపాయలు వచ్చిందని, ఈసారి జరిగిన కౌలు వేలం పాటల్లో 3,80,000 వచ్చిందన్నారు. ఈ మొత్తాన్ని బ్యాంకులో జమ చేయడం జరుగుతుందన్నారు. గ్రామపంచాయతీ సర్పంచి బందిలి పోలమ్మ, వైకాపా నాయకులు బందిలి వెంకటయ్య,
ఎండోమెంట్ ఇన్స్పెక్టర్ బాబు ఈవో శశాంక్ శశాంక్, నూతలపాటి వెంకట రమణయ్య, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రాలకు దీటుగా జగనన్న ఆరోగ్య సురక్ష



**బుచ్చిరెడ్డిపాలెం మేజర్ న్యూస్** జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ఏ రాష్ట్రాలలో లేని విధంగా పేద ప్రజలకు ఖరీదైన వైద్య సేవలు అందుతున్నాయని మండలంలోని రేబాల పంచాయతీ పరిధిలో ఉన్న లక్ష్మీపురం గ్రామానికి చెందిన సీనియర్ వైసిపి నాయకులు పోతిరెడ్డి నాగసుబ్బారెడ్డి అన్నారు. ఈ మేరకు స్థానిక ప్రాథమిక పాఠశాల నందు బుధవారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగ పరుచుకోవాలని పేదలకు కార్పొరేట్ హాస్పటల్ లకు దీటుగా వైద్యం అందుతుందని ఆయన తెలిపారు. అంతేకాకుండా ఈ క్యాంపు ద్వారా 179 రకాలుకు చెందిన మందులను ఉచితంగా ఇవ్వడంతో పాటు వివిధ పరీక్షలు కూడా ఉచితంగా చేస్తున్నారని తెలిపారు. జగన్మోహన్ రెడ్డి ఏ కార్యక్రమం చేపట్టిన ప్రజలకు ఉపయోగపడేలా ఉంటుందన్నారు. అలాగే జగనన్న సురక్ష కార్యక్రమం ఇంత విజయవంతంగ చేయించినందుకు కోవూరు శాసనసభ్యులు నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లగుంతోటి భాగ్యలక్ష్మి, ఎంపీపీ మన్నేపల్లి శ్రీనివాసులు, ఎంపీటీసీ పోతిరెడ్డి రమణమ్మ, కోపరేటివ్ బ్యాంక్ మాజీ చైర్మన్ ఏటూరు శివరామ కృష్ణారెడ్డి, స్థానిక వైసీపీ నాయకులు లగుం తోటి మస్తానయ్య శ్రీనివాసులు రెడ్డి, నిరంజన్ రెడ్డి, ఎంపీడీవో పెంచల శ్యామ్ కార్యదర్శి శ్యామ్ సుందర్ వైద్యులబృందం సచివాలయ సిబ్బంది,వాలంటరీలు పాల్గొన్నారు.

# ఏఎస్ పేట దర్గాలో భక్తుల రద్దీ



**గంధం దంచిన మహిళలు**

**అనుమసముద్రం పేట మేజర్ న్యూస్** ఏఎస్ పేట లోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ హజరత్ ఖాజా నాయబ్ రసూల్ వారి 250వ ఉరుసు గంధ మహోత్సవాల్లో భాగంగా బుధవారం ఏఎస్పేట దర్గాలో భక్తులతో కిటకిటలాడింది వక్ఫ్ బోర్డు దర్గా ఈవో మహమ్మద్ హుస్సేన్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ గంధ మహోత్సవాలకు అన్నీ ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు ఈ సందర్భంగా దర్గా ఆవరణలో షా మీయానాలు ఏర్పాటు చేశారు అలాగే భక్తుల సౌకర్యార్థం తాగు నీరు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు అలాగే మహల్ లోని గంధం దంచే కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు గంధ మహోత్సవానికి గంధం సిద్ధం చేశారు

# *కోల్పోయినభూమికి బదులు ప్రత్యామ్నాయ భూమిని చూపించండి.*



**ఉదయగిరి మేజర్ న్యూస్.**సీతారాంపురం నుండి దుత్తలూరు వరకు నూతనంగా నిర్మించబోతున్న జాతీయ రహదారి మార్గంలో కోల్పోయిన భూములకు ప్రత్యామ్నాయ భూమిని చూపించాలంటూ బుధవారం ఉదయగిరి తహసిల్దార్ సాన శ్రీనివాస్ రెడ్డికి అగ్నిమాపక అధికారి ఎం చంద్రమౌళి వినతి పత్రం అందజేశారు. కోల్పోయిన భూమికి ప్రత్యామ్నాయ భూమిని ఏర్పాటు చేయాలంటూ ఆయనకు విన్నవించారు. జాతీయ రహదారికి కోల్పోయిన 60 సెంట్లు భూమి కి బదులు ప్రభుత్వం వారు నూతన స్థలం కేటాయించాలని కోరారు. ఇందుకు తాసిల్దార్ మాట్లాడుతూ జిల్లా ఉన్నతాధికారులతో మాట్లాడి జాతీయ రహదారిలో కోల్పోయిన భూములకు బదులు వేరేచోట భూములు ఇప్పిస్తామన్నారు

## కారురు లో జగనన్న ఆరోగ్య సురక్షకు విశేష స్పందన



తడ మేజర్ న్యూస్ : మండల పరిధిలోని కారూరు గ్రామంలో బుధవారం తాసిల్దార్ జయ జయ రావు ఆధ్వర్యంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి విశేష స్పందన వచ్చింది. తడ ఎంపీపీ కొలవి రఘు ముఖ్యఅతిథిగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమం ప్రారంభించినప్పటినుండే గ్రామస్తులు బారులు తీరారు . ఈ కార్యక్రమములో మొత్తం 418 మందిని డాక్టర్లు పరీక్షించి మందులు కంటి వెలుగు పథకం ద్వారా కంటి అద్దములు ఉచితంగా ఇవ్వడం జరిగినది.ఎంపిడిఓ అమోస్ బాబు, కారూరు సర్పంచ్ నిత్య సుందర్ రెడ్డి, జె సి ఎస్ కన్వీనర్ ఆర్కే సుందర్ రెడ్డి, రామాపురం రామాపురం పిహెచ్ సి డాక్టర్ జయశ్రీ దేవి,తడ పి హెచ్ సి డా కిషోర్ కుమార్ మరియు తిరుపతి నుండి డాక్టర్స్ డా. పల్లవి, డా. మధు మరియు రామాపురం పరిధిలోని ఏఎన్ఎంలు , లు, అశా వర్కర్స్ పాల్గొన్నారు

## మెగా ఉచిత నేత్ర చికిత్స శిబిరము

**కోట మేజర్ న్యూస్** మండల కేంద్రంలోని శ్రీ కోటమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలో ఆదివారం మెగా ఉచిత నేత్ర చికిత్స శిబిరము ఏర్పాటు చేసినట్లు తెలిపారు. శ్రీవేంకటేశ్వర అరవింద్ కంటి హాస్పిటల్ -తిరుపతి, మధురై శాఖ వారి డిబిసి సహకారంతో కోగిలి జయరామిరెడ్డి చారిటబుల్ సొసైటీ, శ్రీ షిరిడి సాయి అక్షయ సేవా సమితి సమితి సంయుక్తంగా నిర్వహిస్తున్న మెగా ఉచిత నేత్ర చికిత్స శిబిరమును వినియోగించుకోవాలని నిర్వాహకులు తెలిపారు. కంటి సమస్య గలవారు తమ పేర్లను 14/102023శనివారము సాయంత్రం లోగా శ్రీ కోటమ్మ తల్లి గుడి ప్రాంగణంలో నమోదు చేసుకోగలరనీ క్యాంపు నిర్వహకులు శ్రీ షిరిడి సాయి అక్షయ సేవా సమితి , శ్రీ కోటమ్మ తల్లి ఆలయ ధర్మకర్త నల్లపురెడ్డి జగన్మోహన్ రెడ్డి తెలిపారు

## బీమవరంలో బాబుతో నేను కార్యక్రమం

**పెళ్లకూరు మెజర్ న్యూస్ :**తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుని అక్రమ అరెస్టని ఖండిస్తూ మండలంలోని నెలబల్లి పంచాయతీలోని భీమవరం గ్రామంలో నాయకులు దామెర ప్రసాద్ నాయుడు ఆధ్వర్యంలో బాబుతో నేను కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా సూళ్లూరుపేట నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి నెలవల సుబ్రహ్మణ్యం హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికార పార్టీ ప్రభుత్వం మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై తప్పుడు కేసులు బనాయించి జైలులో పెట్టడం సరైన పద్ధతి కాదని వారు మండిపడ్డారు.ఇప్పుడున్న వైసీపీ ప్రభుత్వం రానున్న ఎన్నికల్లో ఎక్కడ ఓడిపోతామో అన్న భయంతో అధికార పార్టీ ఇలా చేస్తుందని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ మేరకు భీమవరం గ్రామంలో గతంలో ఆయన చేసిన నైపుణ్య అభివృద్ధి పనులను కరపత్రాల రూపంలో ప్రజలకు అందించారు.అ

# ప్రపంచవ్యాప్తంగా చాలా మంది
# ఆర్థరైటిస్ సమస్యతో బాధపడుతున్నారు




**నెల్లూరు,మేజర్‌న్యూస్:** ప్రపంచవ్యాప్తంగా చాలా మంది ఆర్థరైటిస్ సమస్యతో బాధపడుతున్నారు. కానీ చాలా తక్కువ మందికి మాత్రమే దీని గురించి తెలుసు. అర్థరైటిస్ అంటే.. కీళ నొప్పి. సాధారణంగా ఒకటి లేదా అంతకంటే ఎక్కువ కీళ్ల దగ్గర నొప్పి, వాపు, అవి గట్టిగా (స్టిఫ్‌గా) మారడాన్ని, ఆయా కీళ్లలో కదలికలు తగ్గడాన్ని 'ఆర్థరైటిస్'గా చెప్పవచ్చు. ఈ సమస్యల తీవ్రత సాధారణంగా ఉదయం పూట ఎక్కువగా ఉంటుంది. దీన్ని మొదట్లో గుర్తిస్తే.. అదుపులో ఉంచుకోవడం సాధ్యం. ఏ మాత్రం నిర్లక్ష్యం చేసినా శరీర వైకల్యాలు రావచ్చు. భారతదేశ జనాభాలో దాదాపు 22 నుంచి 39 శాతం మంది రుమాటిజంతో బాధపడుతున్నారు. కీళ్లవాపు లేదా రుమటాయిడ్ ఆర్థరైటిస్ పురుషులలో కంటే స్త్రీలలో అధికంగా కనిపిస్తుంది. ఇది ఏ వయసులోనైనా సంభవించవచ్చు, ఐతే సాధారణంగా 40 మరియు 60 ఏళ్ల మధ్య ప్రారంభమవుతుంది. ముఖ్యంగా కుటుంబ సభ్యుల్లో రుమటాయిడ్ ఆర్థరైటిస్ ఉన్నట్లయితే, ఆ వ్యాధి వచ్చే అవకాశాలు ఎక్కువగా వుంటాయి. అర్థరైటిస్‌లో ప్రధానంగా ఆస్టియో ఆర్థ్రయిటిస్, రుమటాయిడ్ ఆర్థ్రయిటిస్ అని రెండు రకాలు ఉంటాయి. వృద్ధాప్యంలో మోకాలు, తుంటి కీళ్లు అరగటం వల్ల ఆస్టియో ఆర్థ్రయిటిస్ వస్తుంది. రుమటాయిడ్ ఆర్థ్రయిటిస్‌లో రోగనిరోధకశక్తి ఎదురు తిరగడంవల్ల కీళ్ల దగ్గరున్న కణాలన్నీ ఇన్‌ఫ్లమేషన్‌కి గురై వాచిపోతాయి. చేతులూ వేళ్లూ మణికట్టూ కాళ్లూ ఇలా కీళ్ల భాగాలతోపాటు శరీరంలోని ఇతర కణజాలాలూ కండరాలమీదా దీని ప్రభావం ఉంటుంది. దాంతో పిత్తాశయం, ఊపిరితిత్తుల సమస్యలతోపాటు రక్తహీనత, లో బీ1, మలబద్ధకం వంటి సమస్యలు కూడా వస్తాయి. ఇన్ఫెక్షన్ల కారణంగా సొరియాటిక్, సెప్టిక్, థంబ్ వంటి ఇతరత్రా ఆర్థ్రయిటిస్ వ్యాధులూ వస్తుంటాయి. వంశపారంపర్యంగాగానీ, ఆటలు ఆడేటప్పుడు తగిలిన గాయాలవల్లో, ఊబకాయం కారణంగా కీళ్లమీద బరువు ఎక్కువ పడటం, పోషకాహార లోపం, శారీరక శ్రమ, కాల్షియంలోపం, నిద్రలేమి, ఒత్తిడి, డిప్రెషన్ ఇలా అనేక కారణాల వల్ల ఆర్థ్రయిటిస్ సమస్యలు వస్తుంటాయి.

**ఆర్థరైటిస్‌ను అడ్డుకునేదెలా?**

ఆర్థరైటిస్ వచ్చినప్పుడు జీవనశైలిలో మార్పులు చేసుకోవాలి. తక్కువ ప్రభావ వ్యాయామాలు కీళ్ళలో కదలిక శ్రేణిని మెరుగుపరచడానికి, కదలికను పెంచడానికి సహాయపడతాయి. వ్యాయామం కూడా కండరాలను బలోపేతం చేయవచ్చు, కీళ్ళ నుండి ఒత్తిడిని తగ్గించడానికి ఇది సహాయపడుతుంది. సున్నితమైన యోగాను కూడా ప్రయత్నించవచ్చు.తగినంత నిద్ర పోవాలి. నొప్పి, అలసట తగ్గించడానికి ఇది సహాయపడుతుంది. ఐస్ ప్యాక్స్ వాపు లేదా నొప్పి తగ్గించడానికి సహాయపడుతుంది. కండరాల నొప్పికి వ్యతిరేకంగా సమర్థవంతంగా పని చేస్తుంది.

# బీద రవిచంద్ర తో జనసేన జిల్లా నేతలు భేటీ...

**ప్రజా సమస్యల పై కలిసి పని చేద్దాం**

**ప్రజా కంటక ప్రభుత్వం ను గద్దె దింపుదాం....**

**నెల్లూరు,మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర యాదవ్ తో జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు మనుక్రాంత్ రెడ్డి మర్యాద పూర్వకంగా భేటి. నెల్లూరు మాగుంట లే అవుట్ నందు ఉన్న బీద రవిచంద్ర నివాసానికి విచ్చేసిన జనసేన నేతలు ఆయనను శాలువా తో సన్మానించి పుష్ప గుచ్ఛం అందించారు. అనంతరం జనసేన నేతలను సన్మానించిన బీద ఈ మర్యాదపూర్వక భేటీ లో చంద్రబాబు అక్రమ అరెస్టు,వైసీపీ ప్రభుత్వ అసమర్థత, జగన్మోహన్ రెడ్డి నియంతృత్వ పోకడలు, జిల్లా లో స్థానిక సమస్యలు, ప్రభుత్వ వైఫల్యాలు, భవిష్యత్తు ఉమ్మడి కార్యాచరణ పై



చర్చించారు. ఈ భేటీ లో జనసేన పార్టీ నగర అధ్యక్షుడు సుజయ్ బాబు,చిరంజీవి యువత జిల్లా అధ్యక్షుడు కొట్టే వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# విజయ్ సాయి రెడ్డితో మంత్రి కాకాణి భేటీ



**నెల్లూరు కలెక్టరేట్ (మేజర్ న్యూస్ )**నెల్లూరు రూరల్ నియోజకవర్గం పరిధిలోని కనపర్తిపాడు విపిఆర్ ఫంక్షన్ హాల్ నందు ఎంపీ విజయ సాయి రెడ్డి తో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి బుధవారం సాయంత్రం మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. విజయ్ సాయి రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసారు. ఇరువురు నేతలు ఆత్మీయంగా పలకరించుకున్నారు. అనంతరం నెల్లూరు జిల్లా పర్యటనతో పాటు పలు అంశాలపై వారు చర్చించారు

# దర్శకుంట సీనయ్యను పరామర్శించిన బీద రవిచంద్ర.



**అల్లూరు మేజర్ న్యూస్:** అల్లూరు మండలం, ఇస్కపల్లి వాస్తవ్యులు తెలుగుదేశం పార్టీ అభిమాని దర్శిగుంట సీనయ్య అనారోగ్యంతో ఇంటికే పరిమితమై ఉన్నారు బుధవారం విషయం తెలుసుకున్న జాతీయ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర మరియు కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకున్నారు. వీరితోపాటు అల్లూరు మండల తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు బీద గిరిధర్, పాపనబోయిన రత్నయ్య, పలగాటి శ్రీనివాసులు రెడ్డి, వెంకా రెడ్డి, బడుగు వెంకయ్య, హరున్ రషీద్, రావి నాయుడు, అరగల రమణయ్య, ఆట తిరుమల, గంగపట్ల సీనయ్య మరియు అల్లూరు మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో ఉన్నారు.

## వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్ గా 'బ్రో- ది అవతార్', ఈ ఆదివారం సాయంత్రం 6 గంటలకు మీ జీ తెలుగులో!




నెల్లూరు , 11 అక్టోబర్ 2023: ఆసక్తికరమైన సీరియల్స్ తోపాటు వినోదభరితమైన సినిమాలతో ప్రేక్షకులను అలరిస్తున్న జీ తెలుగు ఈ వారం మరో బ్లాక్బస్టర్ సినిమాతో మీ ముందుకు రానుంది. మెగా హీరో సాయిధరమ్ తేజ్ పుట్టినరోజు సందర్భంగా, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్, సాయి ధరమ్ తేజ్ కలిసి నటించిన సూపర్ హిట్ సినిమా 'బ్రో- ది అవతార్' ను అక్టోబర్ 15, ఆదివారం సాయంత్రం 6 గంటలకు వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్ గా అందించేందుకు సిద్ధమైంది. ఈ సందర్భంగా పవర్ స్టార్ అభిమానులను మరో సర్ ప్రైజ్ ప్లాన్ చేసింది జీ తెలుగు హైదరాబాద్ లోని నక్లెస్ రోడ్, పీపుల్స్ ప్లాజా వద్ద అక్టోబర్ 10, మంగళవారం సాయంత్రం అభిమానులు, మీడియా సమక్షంలో యాభై నాలుగు అడుగుల పవన్ కల్యాణ్ భారీ కటౌట్ను ఆవిష్కరించింది.

కామెడీ అండ్ యాక్షన్ ఎంటర్టైనర్గా థియేటర్లలో విడుదలైన బ్రో ప్రేక్షకులను మెప్పించి సూపర్ హిట్స్ టాక్ అందుకుంది. ఈ సినిమాని ప్రముఖ దర్శకుడు సముద్రఖని రూపొందించారు. పవన్ స్టార్ పవర్ ప్యాక్డ్ యాక్టింగ్తో బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లు రాబట్టిన ఈ సినిమా బుల్లితెర ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమైంది.ఈ సినిమాలో పవన్ కళ్యాణ్, సాయి ధరమ్ తేజ్ లతో పాటు ప్రియా ప్రకాశ్ వారియర్, కేతిక శర్మ, బ్రహ్మానందం, రాజా చెంబోల్, రోహిణి మొల్లెటి, తనికెళ్ల భరణి కీలక పాత్రలు పోషించారు. వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్గా రానున్న బ్రో సినిమాను మీరూ మిస్సవకండి!